జనం

రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 222, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -07 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

ఆర్థిక మోసాలకు ఆర్బీఐ చెక్.. 'మ్యూల్‌హంటర్.ఏఐ' టూల్ వచ్చేసింది

మోసాలకు ఉపయోగించే 'మ్యూల్ ఖాతా'ల గుర్తింపులో చక్కటి పురోగతి 'మ్యూల్‌హంటర్.ఏఐ' టూల్‌ని ఉపయోగించాలని బ్యాంకులను ఆర్బీఐ సూచన

రాజ్యసభలో నోట్లు కలకలం.. కాంగ్రెస్ ఎంపీ సీటు వద్ద లభ్యం

సాధారణ తనిఖీలో నోట్లు దొరికాయని రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్ ప్రకటన

కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ సీటు వద్ద ఉన్నాయని వెల్లడి విచారణకు ఆదేశించినట్టు ప్రకటన దర్యాప్తు చేయకుండానే పేరు ప్రకటించడంపై కాంగ్రెస్ ఆగ్రహం సభకు వచ్చేటప్పుడు ఒక రూ.500 నోటు తెచ్చుకుంటానన్న సింఘ్వీ

వరల్డ్‌లోనే బెస్ట్ సిటీల జాబితా.. భారత్ నుంచి ఒకే నగరానికి చోటు!

భారతీయ నగరాల్లో ఢిల్లీకి 74వ స్థానం

పారిస్‌కు వరుసగా 4వ ఏడాది అగ్రస్థానం

రెండో స్థానంలో మాడ్రిడ్.. టోక్యోకు మూడో ర్యాంకు

టాప్ 10లో రోమ్, మిలన్, న్యూయార్క్, ఆమ్‌స్టర్‌డామ్, సిడ్నీ, సింగపూర్, బార్సిలోనా

న్యూఢిల్లీ,: 2024 ఏడాదికి గాను ప్రపంచంలోనే అత్యుత్తమ 100 నగరాల జాబితాను

కూటమి సర్కారుకు దూకుడు మంచిదేనా ..!

ఇప్పుడు కాకినాడ పోర్టు వ్యవహారంలోనూ.. కొందరు అధికారులకు ఉచ్చు బిగిస్తుంది సీఎం చంద్రబాబు.. ఉన్నతాధికారులు ఇంకా బద్ధకం వదిలించుకోలేదని వ్యాఖ్యా వైసీపీ హయాంలో పనిచేసిన వారిని ఇప్పుడు టార్గెట్



దీనికి కారణం.. తాజాగా సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌ను అరెస్టు చేయడం ఖాయమైందన్న వార్తలు వస్తుండడమే కూటమి సర్కారుకు దూకుడు మంచిదేనా? ఇదీ.. ఇప్పుడు జరుగుతున్న రాజకీయ చర్చ. దీనికి కారణం.. తాజాగా సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌ను అరెస్టు చేయడం ఖాయమైందన్న వార్తలు వస్తుండడమే. ఏ ప్రభు త్వానికైనా అధికారులే కీలకం. ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నా.. వాటిని అమలు చేసేందుకు ఆదేశా లు ఇచ్చేందుకు అధికారులు కీలక పాత్ర పోషిస్తారు. ఈ విషయం 14 ఏళ్ల అనుభవం ఉన్న ముఖ్య మం త్రి చంద్రబాబుకు తెలియంది కాదు. కానీ, ఉన్నతాధికారుల పై మాత్రం కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఇప్పటికి.. సంజయ్ ను అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, ఇప్పటికే అరెస్టయిన వారు.. బెయిల్పై బయటకు వచ్చారు. వీరిలో గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డి బెయిల్‌పై బయటకు వచ్చారు.

14 ఏళ్ల అనుభవం ఉన్న ముఖ్య మం త్రి చంద్రబాబుకు తెలియంది కాదు. కానీ, ఉన్నతాధికారులపై మాత్రం కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఇప్పటికి.. సంజయ్ ను అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

బాబోయ్ మళ్లీనా.. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

ఈ ప్రాంతాల్లో జోరు వానలు

డిసెంబర్ 12, 13 తేదీల్లో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్టు వాతావారణ శాఖ వెల్లడించింది

హైదరాబాద్, : దక్షిణాదిన దడ పుట్టించిన ఫెంగల్ తుపాన్ తీరం దాటడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఫెంగల్ తుఫాను బలహీనపడి అల్పపడీనంగా మారి అరేబియా సముద్రంలోకి ప్రవేశించింది.

డీప్ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెరుగుదల



వంద శాతం గ్రీన్ ఎనర్జీకి వెళ్ళాలి అనేది మా ప్రభుత్వం లక్ష్యం ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్ గా ఏపీ మారబోతోంది

అమరావతి : ఏపీలో డీప్ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని సీఎం చంద్రబాబు అన్నారు. వంద శాతం గ్రీన్ ఎనర్జీకి వెళ్ళాలి అనేది మా ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. విశాఖపట్నంలో నిర్వహించిన డీప్‌టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా

హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడు

అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపు

బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేస్తున్న పోలీసులు

నివాళి అర్పించేందుకు వెళ్లనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకన్న హరీశ్

హైదరాబాద్, : తమ పార్టీ ఎమ్మెల్యేలు, నేతల అరెస్టులకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో, ఆపార్టీ ఎమ్మెల్యేలు, కీలక నేతలను పోలీసులు

తెలంగాణ తల్లి నూతన రూపం..

తెలంగాణ తల్లి విగ్రహ నమూనా విడుదల..

ఇరవై అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్ వద్ద ఏర్పాటు

తెలంగాణ తల్లి విగ్రహ రూపంపై ఉత్కంఠ వీడింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను శుక్రవారం విడుదల చేసింది. డిసెంబర్ 9వ తేదీన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో విగ్రహ నమూనాను నేడు విడుదల చేశారు. సాధారణ మహిళను పోలినట్లుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. ఇరవై అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్ వద్ద ఏర్పాటు చేయనున్నారు. కాళ్లకు పట్టీలు, మెట్టెలు, పసుపు పచ్చ అంచుతో ఆకుపచ్చ చీర, మెడలో కంఠి, చేతిలో మొక్కజొన్న, వరి, జొన్న, సజ్జ కంకులు ఉన్నాయి.

తెలంగాణ తల్లి నూతన రూపం..

'తెలంగాణ తల్లి తెలంగాణ ప్రజల అస్థిత్వం. తెలంగాణ తల్లి, తెలంగాణ ప్రజల మాతృమూర్తి.

తెలంగాణ చరిత్ర, అరుదైన పోరాటాల చరిత్ర. దశాబ్దాల పోరు తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో వేలాది అమరుల త్యాగాలతో, సోనియా గాంధీ ఆశీర్వచనాలతో సాధించింది తెలంగాణ రాష్ట్రం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవాన విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు సకల బహుజనులు సాదించిన విజయం.. నూతన తెలంగాణ తల్లి రూపకల్పన తెలంగాణ సాంప్రదాయాన్ని,

కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది

- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చిందని విమర్శ
- ఇప్పుడు అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్న టీపీసీసీ చీఫ్
- లక్షల కోట్లు కొల్లగొట్టిన బీఆర్ఎస్‌కు మళ్లీ అధికారం ఇస్తారా? అని ఎద్దేవా

హైదరాబాద్: కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు. ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగ స్వాములు కావాలన్నారు.

బియ్యం సంగతి తేల్చేందుకు రంగంలోకి స్పెషల్ ఆఫీసర్

అమరావతి, : కాకినాడ పోర్ట్ వేదికగా ప్రజా పంపిణి వ్యవస్థ బియ్యం విదేశాలకు తరలించడంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసింది. సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ సారథ్యంలో ఐదుగురు సభ్యులతో కూడిన సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ బృందంలో సభ్యులుగా బి ఉమామహేశ్వర్, టి అశోక్ వర్ధన్, ఎం. బాలసుందర్రావు, ఆర్ గోవిందరావు, ఎం రత్తయ్యలు నియమించింది. ఈ మేరకు జీవో నెంబర్ 2103ను సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జారీ చేసింది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ కేసుకు సంబంధించిన పురోగతిపై నివేదిక ఇవ్వాలని సిట్‌ను ఆదేశించింది. అలాగే సిట్‌కు పూర్తి స్థాయి అధికారాలు కట్టబెట్టింది.

రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్ ఏర్పాటు
- విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర సహాయం కోసం ప్రత్యేక దళం
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం

హైదరాబాద్,:ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తుంది

కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదు.. అంబేద్కర్‌ని

దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తాం

మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకునేదని, కావాలని అడుక్కుంటే రాదని ఎద్దేవా

మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచన

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతుంటే అడ్డుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల

అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశారు.

ఆర్థిక మోసాలకు ఆర్బీఐ చెక్.. 'మ్యూల్‌హంటర్.ఏఐ' టూల్ వచ్చేసింది

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ,: నేటి డిజిటల్ యుగంలో ఆర్థిక మోసాలను అరికట్టడం ఒక పెద్ద సవాలుగా మారిపోయింది. కొత్త కొత్త పద్ధతుల్లో పుట్టుకొస్తున్న సైబర్ నేరాలు ఆందోళనలకు గురిచేస్తున్నాయి. అయితే ఆర్థిక మోసాలకు అడ్డుకట్టవేసేందుకు అధునాతన ఏఐ టూల్ అయిన 'మ్యూల్‌హంటర్.ఏఐ'ను ఉపయోగించాలని బ్యాంకులను ఆర్బీఐ ప్రోత్సహిస్తోంది. శుక్రవారం ముగిసిన ద్రవ్య విధాన కమిటీ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ ఈ మేరకు బ్యాంకులకు సూచన చేశారు. దీంతో 'మ్యూల్‌హంటర్.ఏఐ' టూల్ ఏంటి? ఇది ఎలా పని చేస్తుందనేది చర్చనీయాశంగా మారింది. ఆర్బీఐకి సంబంధించిన ఆవిష్కరణల విభాగమైన 'రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్' ఈ అధునాతన ఏఐ టూల్‌ని రూపొందించింది. ఆర్థిక మోసాలకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో ఈ సాధనం మంచి ఫలితాన్ని అందిస్తోంది. ఆర్థిక మోసాలను గుర్తించడంలో చక్కగా ఉపయోగపడుతోంది. మనీలాండరింగ్ వంటి మోసాల్లో ఉపయోగించే మ్యూల్ ఖాతాలను ఈ టూల్ కచ్చితత్వంతో, వేగంగా గుర్తిస్తోంది. ఈ అప్లికేషన్‌ను ఇప్పటికే రెండు ప్రభుత్వ రంగ బ్యాంకులు విజయవంతంగా ఉపయోగిస్తున్నాయి. నిజానికి ఆర్థిక మోసాల కోసం నేరగాళ్లు ఉపయోగించే 'మనీ మ్యూల్ ఖాతా'లను గుర్తించడం అత్యంత సంక్లిష్టంగా మారింది. ఈ తరహా మోసాలను అరికట్టడంలో ఇదే అతిపెద్ద సమస్యగా ఉంది. ఎలాంటి అనుమానం లేని వ్యక్తుల పేర్ల మీద బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేయించి... నేరగాళ్లు వాటి మధ్య అంతర్గతంగా లావాదేవీలను నిర్వహిస్తుంటారు. దీంతో ఎవరికీ ఎలాంటి అనుమానం రాదు. ఆర్థిక మోసాలను గుర్తించడం అందుకే సంక్లిష్టంగా మారింది. మోసపోయిన డబ్బును తిరిగి పొందలేకపోవడానికి ఇదే అతిపెద్ద కారణంగా ఉంది. అయితే 'మ్యూల్ ఖాతాలు'గా పిలిచే వీటిని గుర్తించడంలో 'మ్యూల్‌హంటర్.ఏఐ' చక్కటి పురోగతిని చూపిస్తోందని ఆర్బీఐ నివేదికలు చెబుతున్నాయి. పలు బ్యాంకులతో కలిసి పనిచేసి మొత్తం 19 వేర్వేరు నమూనాల్లో మ్యూల్ ఖాతాల కార్యకలాపాలు జరుగుతున్నట్టుగా ఆర్బీఐ గుర్తించింది. అందుకే వీటిని గుర్తించేందుకు వీలుగా 'మ్యూల్‌హంటర్.ఏఐ'ని అభివృద్ధి చేసింది. అనుమానిత మ్యూల్ ఖాతాలను విశ్లేషించి గుర్తించడంలో ఇది బాగా పనిచేస్తోంది. అధునాతన అల్గారిథమ్ సహకారంతో సాధారణ నియమ-ఆధారిత సిస్టమ్‌ల కంటే అధిక కచ్చితత్వం, ఎక్కువ వేగంతో మ్యూల్ ఖాతాలను అంచనా వేస్తోంది. సంబంధిత ఖాతాల లావాదేవీలు, ఖాతాల డేటాను విశ్లేషిస్తోంది.

రాజ్యసభలో నోట్లు కలకలం.. కాంగ్రెస్ ఎంపీ సీటు వద్ద లభ్యం

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ,: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు 9వ రోజైన శుక్రవారం ప్రారంభమయ్యాయి. సమావేశాలు 11 గంటలకు మొదలయ్యాయి. రాజ్యసభ సమావేశాలు ప్రారంభమయ్యాక చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఆసక్తికరమైన ప్రకటన చేశారు. కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించిన సీటులో నగదు గుర్తించామని వెల్లడించారు. కరెన్సీ నోట్లు దొరికాయని తెలిపారు. పార్లమెంట్ భద్రతా అధికారులు ఈ నగదును స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. నిన్న సభ వాయిదా పడిన తర్వాత సాధారణ తనిఖీ చేస్తున్న సమయంలో నగదు పట్టుబడిందని, ప్రస్తుతం అభిషేక్ సింఘ్వీకి కేటాయించిన సీటు నంబర్ 222 నుంచి కరెన్సీ నోట్లను భద్రతా అధికారులు స్వాధీనం చేసుకున్నారని వివరించారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో విచారణ జరుగుతుందని, ఈ మేరకు ఆదేశించానని ధన్‌ఖడ్ చెప్పారు. ధన్‌ఖడ్ చేసిన ఈ ప్రకటనపై విపక్ష కాంగ్రెస్ ఎంపీలు ఒక్కసారిగా భగ్గుమన్నారు. నిరసనలకు దిగారు. విచారణ జరపకుండానే ఇలా పేరు ప్రకటించడం ఏమిటిని ప్రశ్నించారు. సభా చైర్మన్ స్థానంలో కూర్చొని ఈ విధంగా ఎలా ప్రకటిస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు.

సభకు ఒక రూ.500 నోటు తెచ్చుకుంటా: అభిషేక్ సింఘ్వీ

తనకు కేటాయించిన సీటు వద్ద నగదు లభ్యమైందంటూ రాజ్యసభ చైర్మన్ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ స్పందించారు. రాజ్యసభకు వెళ్లేటప్పుడు ఒక రూ.500 నోటు తీసుకెళుంటానని ఆయన చెప్పారు. " నిన్న (గురువారం) మధ్యాహ్నం 12.57 గంటల సమయంలో నేను పార్లమెంట్‌కు చేరుకున్నాను. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో సభలో ఆందోళన జరుగుతోంది. ఆ సమయంలో నేను క్యాంటీన్‌కు వెళ్లి 1.30 గంటల వరకు అక్కడే ఉన్నాను. అయోధ్య ప్రసాద్‌తో కలిసి క్యాంటీన్‌లో ఉన్నాను. ఆ తర్వాత పార్లమెంట్ నుంచి వెళ్లిపోయాను. కానీ మీరు నా పేరు ప్రస్తావించారు" అని అభిషేక్ మను సింఘ్వీ ఎక్స్ వేదికగా క్లారిటీ ఇచ్చారు. కాగా ఆయన తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన విషయం తెలిసిందే.

వరల్డ్‌లోనే బెస్ట్ సిటీల జాబితా.. భారత్ నుంచి ఒకే నగరానికి చోటు!

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ,: 2024 ఏడాదికి గాను ప్రపంచంలోనే అత్యుత్తమ 100 నగరాల జాబితాను యూరోమానిటర్ సంస్థ తాజాగా విడుదల చేసింది. డేటా కంపెనీ లైట్‌హౌస్ భాగస్వామ్యంతో యూరోమానిటర్ ఇంటర్నేషనల్ ఈ వార్షిక నివేదికను రూపొందించింది. ఇందులో భారత్ నుంచి కేవలం న్యూఢిల్లీ మాత్రమే చోటు దక్కించుకుంది. ఈ జాబితాలో ఢిల్లీకి 74వ స్థానం దక్కింది. ఇక వరుసగా నాలుగో ఏడాది కూడా పారిస్ నగరం అగ్రస్థానాన్ని దక్కించుకోవడం విశేషం. రెండో స్థానంలో మాడ్రిడ్ నిలిస్తే.. మూడో ర్యాంకును జపాన్ రాజధాని టోక్యో దక్కించుకుంది. టోక్యో తర్వాత మిగిలిన టాప్ 10 నగరాలుగా రోమ్, మిలన్, న్యూయార్క్, ఆమ్‌స్టర్‌డామ్, సిడ్నీ, సింగపూర్, బార్సిలోనా ఉన్నాయి. ఇక ఈ జాబితాలో కైరో 100వ స్థానంలో నిలిచింది. జుహై 99వ స్థానంలో మరియు జెరూసలేం 98వ స్థానంలో ఉన్నాయి. కాగా, ఈ ర్యాంకులను నిర్ణయించేందుకు మొత్తం 55 వివిధ అంశాల్ని పరిగణనలోకి తీసుకున్నట్లు యూరోమానిటర్ సంస్థ వెల్లడించింది. అలాగే 1. ఆర్థిక మరియు వ్యాపార పనితీరు, 2. పర్యాటక పనితీరు, 3. పర్యాటక మౌలిక సదుపాయాలు, 4. పర్యాటక విధానం మరియు ఆకర్షణ, 5. ఆరోగ్యం మరియు భద్రత, 6. స్థిరత్వం అనే ఆరు కీలక కొలమానాల ఆధారంగా నగరాల ర్యాంకులను నిర్ణయించినట్లు పేర్కొంది. కాగా, మొదటి 20 ర్యాంకింగ్‌లలో తొమ్మిది నగరాలతో యూరప్ అగ్రస్థానంలో నిలిచింది. అలాగే ఆరు నగరాలతో ఆసియా-పసిఫిక్ ప్రాంతం రెండో స్థానంలో ఉంటే.. ఉత్తర అమెరికాలో రెండు, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాలో తలో నగరం, ఆస్ట్రేలియాలో రెండు నగరాలు టాప్ 20లో చోటు దక్కించుకున్నాయి.

హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడు

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, : తమ పార్టీ ఎమ్మెల్యేలు, నేతల అరెస్టులకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో, ఆపార్టీ ఎమ్మెల్యేలు, కీలక నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేస్తున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావును కూడా గృహనిర్బంధం చేశారు, ఈ నేపథ్యంలో తన నివాసం నుంచి హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్ళనివ్వకుండా ఈ నిర్బంధాలు ఎందుకని ప్రశ్నించారు. ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దమని సీఎం రేవంత్ పై మండిపడ్డారు. ఒకవైపు ప్రజాపాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డపై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నాడని అన్నారు. అదుపులోకి తీసుకున్న మా పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.

తెలంగాణ తల్లి నూతన రూపం..

మొదటి పేజి తరువాయి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవాన విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు సకల బహుజనులు సాదించిన విజయం.. నూతన తెలంగాణ తల్లి రూపకల్పన తెలంగాణ సాంప్రదాయాన్ని, బహుజనుల ఉద్యమ బాగస్వామ్యాన్ని, పోరాట స్ఫూరిని వ్యక్తపరుస్తుంది. పూర్వ తెలంగాణ తల్లి రాచరికపు హావభావాలు, వాస్తన ప్రజానికం సంస్కృతికి భిన్నంగా, ధనిక స్త్రీగా చిత్రీకరించడం జరిగింది. ఈ కారణంగా చాలామంది ప్రజల మన్ననలు పొందలేక పోయిందనడంలో అతిశయోక్తి లేదు. ఒక దేవతామూర్తికి, మాతృమూర్తికి ఎంత వ్యత్యాసం ఉంది. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక తెలంగాణ తల్లి. బోనాలు, బతుకమ్మ, సమక్క సారాలమ్మ, సదర్ పండుగలతో, విశిష్ట శిల్ప సంపదలతో, చేతివృత్తులు, చేనేత ప్రతిభలత విరజిమ్ము తన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. నూతన తెలంగాణ తల్లి సాంప్రదాయపు స్త్రీమూర్తిగా, సబ్బండ వర్గాల ప్రజల ఆకాంక్షల స్ఫూర్తిగా, భరతమాత ముద్దు బిడ్డగా తెలంగాణ భావితరాల విశ్వాస స్ఫూర్తిగా, అందరిని ఆకుట్టుకుంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. మొదటి తెలంగాణ తల్లి విగ్రహ పూపకల్పన చేసింది కూడా ప్రొఫెసర్ గంగాధర్. నాటి ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకే నాటి తెలంగాణ తల్లి రూపకల్పన జరిగిందని ఆయన అన్నారు. ప్రొ. గంగాధర్ రూపొందించిన నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని, కాంస్య విగ్రహంగా చేసింది ఎం.వి.రమణారెడ్డి. రమణారెడ్డి ప్రముఖ శిల్పి. 1966లో జన్మించిన ఎంవీ రమణారెడ్డి ఎన్నో దేశాలను తిరిగి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ తన కళద్వారా అందరి మన్ననలు పొందారు. తెలంగాణ అమరజ్యోతి, సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న శ్రీ రాజీవ్ గాంధి గారి విగ్రహం రమణారెడ్డి రూపొందించిన శిల్పాలు.

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో స్వేచ్ఛను హరిస్తుంది

మొదటి పేజి తరువాయి

ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున కేసీఆర్ ఏర్పాటు చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి గౌరవించుకున్నామని చెప్పారు. తమమీద అక్కసుతో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు కనీసం గేట్లు కూడా తెరవకుండా ఆ మహానీయున్ని నిర్బంధించి, అవమానిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ నిర్బంధిస్తున్నది బీఆర్ఎస్ నేతలను కాదని, అంబేద్కర్‌నని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం వెనుక మీ ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దళితబంధు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటి వరకు దాని అమలు ఊసేలేదని విమర్శించారు. దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిపై దండిగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. వందల మంది పోలీసులను పెట్టి తమను నిర్బంధిస్తున్నారని విమర్శించారు. గురుకులాల్లో 48 మంది విద్యార్థులు చనిపోయారన్నారు. గురుకుల విద్యార్థులను తాము ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కిస్తే.. మీరు పాడె ఎక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదేనా మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ గురుకుల బాటను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్ గాంధీని అడ్డుకుంటే సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగం గురించి మాట్లాడుతాడని, అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలను అడ్డుకోవడం ఎంతవరకు కరెక్టని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పేదొకటి చేసేదొకటన్నారు. మీ సీఎంకు జ్ఞానోదయం చేయాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతామని చెప్పారు. మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకునేదని, కావాలని అడుక్కుంటే రాదని ఎద్దేవా చేశారు. కనీసం నెల రోజులు సమావేశాలు జరగాలన్నారు. సచివాలయంలో రేవంత్ రెడ్డి ప్రతిష్టిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా లేదా కాంగ్రెస్ తల్లి విగ్రహమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం మారినప్పుడల్లా లోగోలు, నంబర్ ప్లేట్లు మారాలా అని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో ప్రజలు స్వచ్ఛందంగా తెలంగాణ తల్లి విగ్రహాలు పెట్టుకున్నారని చెప్పారు. నాలుగేండ్ల తర్వాత ఎక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలో.. ఎక్కడ రాజీవ్ గాంధీ విగ్రహం ఉండాలో అక్కడికి పంపిస్తామన్నారు.

కూటమి సర్కారుకు దూకుడు మంచిదేనా ..!

మొదటి పేజి తరువాయి

కానీ, ఇప్పటికే అరెస్టయిన వారు.. బెయిల్పై బయటకు వచ్చారు. వీరిలో గనుల శాఖ మాజీ ఎండీ వెంకటరెడ్డి బెయిల్‌పై బయటకు వచ్చారు. ఇక, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు లిక్కర్ విషయాన్ని చూసిన అధికారి వాసుదేవరెడ్డి కూడా ప్రస్తుతం బెయిల్ తెచ్చుకున్నారు. వీరంతా ఉన్నతాధికారులు కావడం గమనార్హం. ఇక, ఇప్పుడు కాకినాడ పోర్టు వ్యవహారంలోనూ.. కొందరు అధికారులకు ఉచ్చు బిగిస్తున్నట్టు సమాచారం. వైసీపీ హయాంలో పనిచేసిన వారిని ఇప్పుడు టార్గెట్ చేసుకోవడం వెనుక.. చాలానే రాజకీయం ఉందని తెలుస్తోంది. అయితే.. వీరిని అరెస్టు చేయడం.. జైళ్లకు పంపించడం వరకు బాగానే ఉంది. కానీ, ఈ ప్రభావం ప్రస్తుతం ఉన్న ఉన్నతాధికారులపై పడుతుండడం గమనార్హం. కూటమి సర్కారు చేపడుతున్న పలు పనుల విషయంలో జాప్యం జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా కూడా. . సీఎం చంద్రబాబు.. ఉన్నతాధికారులు ఇంకా బద్ధకం వదిలించుకోలేదని వ్యాఖ్యానించా రు. అంటే.. ఉచిత ఇసుక, మద్యం వ్యవహారాలు సహా.. ఇతర కీలక పనుల విషయంలో ఉన్నతాధికారులు సంతకాలు చేసేందుకు ముందుకు రావడం లేదు. దీనికి కారణం.. తాజాగా జరుగుతున్న అరెస్టులేనన్న విషయం అధికార వర్గాల్లో రచ్చగా మారింది. రేపు తమ పరిస్థితి ఏంటని కొందరు అధికారులు తల్లడిల్లు తిన్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలు, ఎంపీలు కోరుతున్నా.. కూడా పలు ఫైళ్లు నిలిచిపోతున్నా యి. అంటే.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పనిచేసిన అధికారులను టార్గెట్ చేయడం.. వీరిపై ప్రభావం చూపుతోందనడంలో సందేహం లేదు. మరి చివరకుఏం జరుగుతుందో చూడాలి.

బియ్యం సంగతి తేల్చేందుకు రంగంలోకి స్పెషల్ ఆఫీసర్

మొదటి పేజి తరువాయి

ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ కేసుకు సంబంధించిన పురోగతిపై నివేదిక ఇవ్వాలని సిట్‌ను ఆదేశించింది. అలాగే సిట్‌కు పూర్తి స్థాయి అధికారాలు కట్టబెట్టింది. పోర్టు ద్వారా బియ్యం విదేశాలకు రవాణా, కాకినాడ జిల్లాతోపాటు అందుకు సంబంధిత నేరాలపై విచారణ జరపాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ దర్యాప్తులో భాగంగా సిట్‌కు.. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం అందించేందుకు సహకరించాలని సూచించింది. అలాగే తనిఖీ, సీజ్ చేసే అధికారంతోపాటు సాక్ష్యులను విచారించి తద్వారా పత్రాలను పొందే హక్కు సైతం సిట్‌కు ప్రభుత్వం కల్పించింది. అదే విధంగా చట్టపరంగా నిందితులను అరెస్ట్ చేసి.. విచారించే హక్కును సైతం సిట్‌కు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు తరలిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తించారు. ఆ క్రమంలో ఆ బియ్యం నిల్వ ఉన్న నౌకను సీజ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించిన విషయం విధితమే. అయితే ఇటీవల అమరావతిలో సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. వీరిద్దరు భేటీలో కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా అంశం చర్చకు వచ్చినట్లు ప్రచారం జరిగింది. అలాగే ఇ దే అంశంపై ఇటీవల కేబినెట్ భేటీలో చర్చించినట్లు సమాచారం. ఆ క్రమంలో తాజాగా కాకినాడ నుంచి బియ్యం అక్రమ రవాణాపై సిట్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు కాకినాడ పోర్ట్‌లో దాదాపు 40 శాతానికి పైగా వాటాను చైర్మన్ కేవీ రావుపై గత ప్రభుత్వంలోని వైసీపీ పెద్దలు ఒత్తిడి తీసుకు వచ్చారనే ఆరోపణలు వచ్చాయి. ఇదే అంశంపై సీఎం చంద్రబాబు సైతం స్పందించారు. ఆ క్రమంలో వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ (ఎస్‌డీఆర్ఎఫ్) తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ (ఎస్‌డీఆర్ఎఫ్)ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు. ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా? అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు.

బాబోయ్ మళ్లీనా.. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, : దక్షిణాదిన దడ పుట్టించిన ఫెంగల్ తుపాన్ తీరం దాటడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఫెంగల్ తుఫాను బలహీనపడి అల్పపడీనంగా మారి అరేబియా సముద్రంలోకి ప్రవేశించింది. దీంతో ఇప్పట్లో వానలు మళ్లీ రావులే అని జనాలు సంబరపడ్డారు. కానీ ఇంతలో వాతావరణ శాఖ మరో సంచలన వార్త అందించింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్టు వాతావారణ శాఖ వెల్లడించింది. ఈ మేరక శుక్రవారం వాతావరణ శాఖ ప్రకటన జారీ చేసింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలో వాతావరణం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తుందని తెలిపింది. డిసెంబర్ 6,7 తేదీల్లో ఏర్పడే ఆవర్తనం దక్షిణ దిశగా పయనించే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అది డిసెంబర్ 7 నాటికి అల్పపీడనంగా మారనున్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అది వాయువ్య దిశగా పయనించి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు-శ్రీలంక తీర రేఖకు చేరుకుంటుందని అంచనా. దీని ప్రభావంతో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని కొన్ని ప్రాంతాలు, దాని శివారు ప్రాంతాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 12, 13 తేదీల్లో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించింది. ఈ రోజుల్లో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. కాగా ఇప్పటికే ఫెంగల్ తుఫాను ప్రభావం నుంచి నెల్లూరు, తిరుపతి, రాయలసీమ జిల్లాలు, అటు తమిళనాడు కోలుకోక ముందే తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనానికి అనువైన పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళ చెందుతున్నారు. ఆరుగాలం పండించిన పంట ఎక్కడ నీటపాలవుతుందోనన్న భయంతో అందిన కాడికి అమ్మేసుకుంటున్నారు. ఇక ఏపీలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి. మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.

డీప్ టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు మెరుగుదల

మొదటి పేజి తరువాయి

విశాఖపట్నంలో నిర్వహించిన డీప్‌టెక్ ఇన్నోవేషన్ కాంక్లేవ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ మారాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం సాంకేతికతను అందిపుచ్చుకుంటుందని పేర్కొన్నారు. టెక్నాలజీ జీవితంలో ఒక భాగంగా మారిందని అన్నారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో యువత సమర్థులుగా మారుతున్నారని, విదేశాల్లోని మన దేశ ఐటీ నిపుణులుట్లో 30శాతం తెలుగువారే ఉండడం గర్వకారణమని వెల్లడించారు. ఎన్ని ఎక్కువ ఉద్యోగాలు ఇస్తే, అన్ని ఎక్కువ రాయితీలు మా ప్రభుత్వం ఇస్తుందని , పెట్టుబడులతో వస్తున్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. నదుల అనుసంధానంతో నీటి కొరత అనేదే ఉండదు. ఆహార ఉత్పత్తులు, సరఫరాలో గ్లోబల్ హబ్ గా ఏపీ మారబోతోందని తెలిపారు. అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని అన్నారు. రాష్ట్రానికి ఉన్న వనరుల్లో తీరప్రాంతం ఒకటని, తీర ప్రాంతాన్ని పారిశ్రామికంగా పరుగులు పెట్టిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరగడంతో పాటు రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. గత ప్రభుత్వ నిర్వాకంతో వచ్చిన అనేక సమస్యలను అధిగమిస్తున్నామని, . సెకండ్ క్వార్టర్ లో, దేశ గ్రోత్ రేట్ 8 % అయితే, ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేట్ 8.75% కి వచ్చామని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వానికి సుప

నిజం చెప్పదు అబ్దం ఆడాని విదేశీ పార్టీ నాయురాలు తెలంగాణ మంత్రి మాటలు నమ్మి ఏజెన్సీ ఆదివాసీదళిత బహుజన వర్గాల ప్రజలు మోసపోకండి

డా జాడి రామరాజు నేత

న్యూస్ హన్మకొండ (జనం రిపోర్టర్): డిసెంబర్ 6 శుక్రవారం రోజున హన్మకొండ జిల్లా కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ఏటూరునాగారం తడ్వాయి మంగపేట కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ నిరుపేదలైన ఉద్యోగనిరుద్యోగులు కార్మికులు పత్రిక మిత్రులు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి అడ్డుకట్టగా ఉన్నా విదేశీ పార్టీ నాయకులు తెలంగాణ సోషల్ మీడియా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా నీటి పారుదల శాఖ మంత్రి నిజం చెప్పాదు అబ్దం ఆడనీ మంత్రి మాటలు నమ్మి ఏజెన్సీ ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు మోస పోకూడదన్నారు అదేవిదంగా గత 20 సం రాలనుండి విదేశీ పార్టీ నాయకులరాలు మాయమాటలు నమ్మి ఏజెన్సీ ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలు కోరిక చిరుకాల కళ నేరా వేర్చడం కోసం బీజేపీ పార్టీ పోరాటం చేసి ఏటూరునాగారం బస్సుడిపో వచ్చినందుకు సంతోషం గా ఉన్నదాని అన్నారు అదే విదంగా ఏటూరునాగారం డిపో ప్రతి ఎన్నకాలప్పుడు చేస్తానాని చెప్పిన నాయకుల మెడలు వచ్చి ఏటూరునాగారం బస్సు డిపో సాధించితే తట్టుకోలేక విదేశీ పార్టీ నాయకురాలు తెలంగాణ సోషల్ మీడియా అడ్జాజింగ్ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా నీటి పారుదల శాఖమంత్రి అనూషర్లుతో దాడులు చేయించి ప్రజల పక్షాన మాట్లాడే వారిపై దాడులు చేసినోరుమూపించి ఇచ్చాల విడి అవినీతి అక్రమాలు భూకబ్జాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదాని అన్నారు ఇప్పటి కైనా విదేశీ పార్టీ నాయకురాలు తెలంగాణ మంత్రి కి చిత్త శుద్ధి ఉంటే ఏజెన్సీ ఆదివాసీ దళిత బహుజనమైనార్టీ వర్గాల పైన పక్షపాత ధోరణి లేకుంటే 2011జనాభా లెక్క20148 మంది ఉన్నా ఏటూరునాగారం ఎందుకు మున్సిపాలిటీ కాలేదు 13500జనాభా కాలిగి ఉన్నా ములుగు ఎట్లా మున్సిపాలిటీ అయ్యిందో విదేశీ పార్టీ నాయకురాలు తెలంగాణ మంత్రి చెప్పాలని అన్నారు అదేవిదంగా పరిపాలన వికెంద్రికరణ కోసం జిల్లాలు ఏర్పాటు చేస్తే ములుగు కేంద్రం గా పరిపాలన చెపిస్తూ ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు పరిపాలన అందకుండా చేసిన విదేశీ పార్టీ మైదాన ప్రాంత నాయకులు ఏజెన్సీ ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలకు అవసరమా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధనే అంబేద్కర్ కు నిజమైన నివాళి

(జనం రిపోర్టర్):కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జె.జాన్ వెస్లీ. అమరచింత మండల కేంద్రంలోని జిఎస్ భవనంలో కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం జాన్ వెస్లీ ప్రసంగిస్తూ. ప్రభుత్వ రంగంలో ప్రస్తుతం కొనసాగుతున్నరిజర్వేషన్లు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై దమనకాండ తీవ్రంగా కొనసాగుతున్న అవి నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వ పూర్తిగావిఫలం చెందిందని ఆయన దుయ్యబట్టారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బందు పథకంలో భాగంగా దళితు కుటుంబానికి 10 లక్షల ఇస్తానన్న హామీ కొంతమందికి దక్కిందని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల దళిత బందు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో ఉన్న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ పరిసరాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఏబిసిడి వర్గీకరణ పట్ల సుప్రీం తీర్పు అమలు అయ్యే విదంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో వర్గీకరణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నోఏండ్లు గా పెండింగ్లో ఉన్న ఎస్సీల లోన్లను వెంటనే గ్రౌండింగ్ పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దళితులకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేకంగా 2000 ఇ%శీ% డ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూళ్లకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలను చెల్లించాలని అన్నారు. వెంటనే చెల్లించాలన్నారు బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను తుంగలో తొక్కే విధంగా చూస్తున్నదని. రిజర్వేషన్లను తొలగించే ఆలోచన విరమించుకోవాలని హితవు పలికారు. సోషలిజం అనే పదాన్ని రాజ్యాంగం నుంచి తొలగించాలని ఇటీవల ఓ వ్యక్తి చేసిన పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడం హర్షనీయమని ఆయన కొనియాడారు. ఏదో రూపంలో రాజ్యాంగాన్ని బలహీనపరిచే కుట్రాలను బిజెపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఈ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఇ శ్యాంసుందర్.మండల ప్రధాన కార్యదర్శి ఎస్సీ అరుణ్ కుమార్. అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జి.ఎస్ గోపి. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్. టీఎస్ వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు .అజయ్.రైతు సంఘం జిల్లా కోశాధికారి. వెంకటేష్. సిఐటియు జిల్లా నాయకులు బుచ్చన్న. రంగన్న నిశాంత్. టైలర్ కురుమన్న తదితరులు పాల్గొన్నారు .

:అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాము

హసన్ పర్తి మండలం డిసెంబర్ 6 (జనం రిపోర్టర్):మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి అధ్యక్షతన బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ సమావేశంలో పలువురు వక్తలు ఈ విధంగా మాట్లాడినారుదేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినప్పటికీ దళితులపై ఇంకా వివక్ష అంటరానితనం కొనసాగడం దురదృష్టకరం.భారత రాజ్యాంగంలో దళితులతో పాటు భారతీయుడికి అంతరాలు అంతరాలు లేనటువంటి హక్కులను కల్పించిన దార్శనీకుడు

అంబేద్కర్.1947 నుండి 2024 వరకు మంది 14 మంది ప్రధాన మంత్రులు పరిపాలిస్తే అందులో ఉన్నంత వర్గాలకు చెందిన వారే ఏ ఒక్కరు కూడా దళితులు లేరు అయినప్పటికీ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితుల వాడిగా ముద్ర వేయడం దుర్మార్గమైన ఆలోచన ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వం కోసం ప్రతి భారతీయుడికి ఒక వరము లాంటిది. భారత జాతీయ ఉద్యమ నాయకులు భారత జాతి ఉద్యమ నాయకుడలు ఓటు హక్కు కోసం దేశానికి పన్ను కట్టే కుటుంబాలు.100 ఎకరాలు పైబడిన కుటుంబాలు.ఉన్నత చదువు కలిగిన కుటుంబాలు మాత్రమే నిర్ణయం చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలో పుట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయునికి ఓటు హక్కు ఉండాలని వాదించిన ఘనుడు అంబేద్కర్ ఆయన ముందు చూపుతోనే ఈ దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఘనంగా వర్ధిల్లుతున్నది. అందుకే అంబేద్కర్ అందరివాడు అంబేద్కర్ ఆలోచనను ముందుకు తీసుకెళుతూ భారత రాజ్యాంగాన్ని పాలకులు పాటిస్తే ఈ దేశం ప్రపంచంలో అగ్రగామిగా ముందు వరుసలో నిలబడుతుంది. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే వోడుతెల సతీష్ కుమార్, హన్మకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్,ఎస్ హెచ్ ఓ భీమదేవరపల్లి ఎస్సై పోలీస్ సాయిబాబు,కాంగ్రెస్ పార్టీ భీమదేరుపల్లి మండల అధ్యక్షులు ఐలయ్య, ఊస కోయిల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు కొలువురి రాజు, జేఏసీ చైర్మన్ డ్యాగాల సారయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రేణికుట్ల బిక్షపతి మాదిగ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్, బిఆర్ఎస్ నాయకులు అశోక్, బిఆర్ఎస్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, అంబేద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాలా ప్రకాష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కండే సుధాకర్,తూముల సదానందం,తాళ్ల పెల్లి ఐలయ్య, కొమ్ముల రవీందర్, అంబాల చక్రపాణి,కాంగ్రెస్ నాయకులు గజ్జల రమేష్, బొల్లంపల్లి కాంతారావు, సిద్ధమల్ల రమేష్,కాంగ్రెస్ నాయకులు మాడుగుల సంపత్,తదితరులు పాల్గొన్నారు

రెవిన్యూ సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

సదస్సులో మాట్లాడుతున్న మంత్రి ఆనగాని

భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

ప్రజల ఆస్తుల రక్షణకు... ప్రభుత్వం భరోసా

గతప్రభుత్వం చేసిన భూ దందాలు వెలికి తీయడానికి సదస్సులు

రేపల్లె (జనం రిపోర్టర్):ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. బాపట్ల మండలం జిల్లా రేపల్లె మండలం పేటేరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ప్రజలు నుండి భూ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 17వేల రెవెన్యూ గ్రామాల్లో 33 రోజులపాటు సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం బాధ్యత చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసి అరాచకంగా భూములను అన్యాక్రాంతం చేసిందని విమర్శించారు. మీ భూమి మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్ 2024 ప్రవేశపెట్టామని చెప్పారు. ప్రజలకు అందించే భూమితో ఉండే అనుబంధం విడదీయ రానిదని ప్రతి కుటుంబానికి భూమి అనేది ఒక భరోసాని చెప్పారు. రాష్ట్రంలో 67 వేలకు పైచిలుకు భూ వివాదాలు ఉన్నాయని వివరించారు. గ్రామాలలో కబ్జాకు గురైన ప్రభుత్వ, ప్రైవేటు భూములు, అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములు, చుక్కల భూములు, షరతుగల, ఇనామ్ భూములు, రీ సర్వే అనంతరం తలెత్తిన భూవివాదాల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సుల ద్వారా అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కోర్టు కేసులున్న భూములు, ఇనామ్ భూములు, తహసీల్దార్, ఆర్డీవో, జేసీ, సీసీఎల్ఎ వద్ద అప్పీల్ ఉన్న కేసులు మినహా మిగిలిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరిస్తారని చెప్పారు. జగన్ పాలనలో ప్రజలు, రైతులు, సామాన్యుల భూములు నేతల పరమయ్యాయని విమర్శించారు. రెవెన్యూ అధికారులు కొందరు నాయకులతో కుమ్మక్కై భూముల రికార్డు లను తారుమారు చేశారని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారం పేరిట జగన్ సర్కారు భూముల సర్వే చేసింది కానీ, సర్వే అనంతరం గ్రామాల్లో ఎక్కడాలేని సరికొత్త భూ వివాదాలు తెరమీదకు వచ్చాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 471 లక్షల ఫిర్యాదులు ఒక్క రీ సర్వే పైనే ఉన్నాయని గుర్తు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో భాగంగా ఆయా గ్రామాల్లో జరిగే సభల్లో బాధితుల నుంచి భూ సమస్యలపై అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తారని చెప్పారు. భూవివాదాలను నివారించి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ఈ సదస్సుల ఉద్దేశమని తెలిపారు. ఆక్రమణలతో భూములు కోల్పోయిన బాధితులకు అండగా ఉండి ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న భరోసా కల్పించేలా సదస్సులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి శేషగిరి బాబు, ఆర్డీవో రామలక్ష్మి, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు ఎంపీడీవో శోభారాణి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు నాయకులు అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప

మడకశిర (జనం రిపోర్టర్):మడకశిర పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్.ఎల్ ఈరలక్కప్ప మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రచించి, భారతదేశానికి అందించిన గొప్ప మేధావి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ ఆశలను ముందుకు తీసుకుపోవాలని.మన దేశం మొత్తం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవుతుంటే మన ఆంధ్రప్రదేశ్ లో మాత్రం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు జరుగుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ ,రాష్ట్ర ఒక్కలిగా సంఘ విభాగ అధ్యక్షులు రంగేగౌడ్,రాష్ట్ర బిసి సెల్ గోవిందపురం.సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ మడకశిర,జడ్పిటిసి మూర్తి గారి సరోజమ్మ గుడిబండ జడ్పిటిసి భూతరాజు,వైస్ ఎంపీపీ, నరసింహమూర్తి,మండల కన్వీనర్ రామిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తనయుడు జయరాజ్ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, సర్పంచ లు,మండలపల్లి, అశ్వత్, అంజనమూర్తి, నరసింహమూర్తి, హనుమంతరాయపప, శివగంగ, ఎంపిటిసిలు, కదిరేపల్లి, నరసింహమూర్తి, గౌడనహళ్ళి, రామలింగప్ప,రామచంద్ర,కౌన్సిలర్ ఆన్సర్ ఖాన్,వైకాపా నాయకులు కల్లుమరి శ్రీరామప్ప,జే.సి.ఎస్ కన్వీనర్,అంజలి,సోషల్ మీడియా కో-కన్వీనర్,చిరంజీవి,మాజీ డీలర్లు కోతలగుట్ట మల్లికార్జున్, కేకాతి చంద్రశేఖర్ కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

మాట్లాడుతున్న దళిత ఉద్యమ నాయకులు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించిన అభిమానులు

బహుజన వర్గాలకు సమానత్వాన్ని ప్రసాదించిన ధన్యజీవి అంబేద్కర్ :: న్యాయవాదులు ప్రజాసంఘాలు

రేపల్లె (జనం రిపోర్టర్):దేశంలోని మెజారిటీ వర్గాలైనటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బహుజన వర్గాలకు రాజ్యాంగం ద్వారా సమానత్వాన్ని సాధించడానికి హక్కులను ప్రసాదించినటువంటి ధన్యజీవి అంబేద్కర్ అని న్యాయవాదులు ప్రజాసంఘాలు నాయకులు కొనియాడారు. బాపట్ల జిల్లా రేపల్లె డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి 68వ వర్ధంతి సందర్భంగా న్యాయవాదులు ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం ఉదయం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్నటువంటి 80% మెజారిటీ వర్గాలైనటువంటి బడుగు బలహీన వర్గాలు రాజ్యాంగం ప్రసాదించినటువంటి హక్కులను సంపూర్ణ స్థాయిలో పొందాలంటే అంబేద్కర్ ఆశించినటువంటి రాజ్యాధికారం అయినటువంటి మాస్టర్ కి ప్రధాన భూమిక పోషిస్తుందని రాజ్యాధికారం సాధించేవరకు సమాజ చైతన్యం తీసుకురావాల్సినటువంటి ఆవశ్యకత న్యాయవాద సమాజంపై ఉందన్నారు నేడు గౌరవప్రదమైనటువంటి జీవితాన్ని అనుభవిస్తూ మంచి బట్టలు వేసుకుని సమాజంలో తిరుగుతున్నామంటే అది అంబేద్కర్ పుణ్యమే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది దారం సాంబశివరావు జై భీమ్ యాక్సెస్ జస్టిస్ కన్వీనర్ దోవా రమేష్ రాంజీ షేక్ రబ్బాని కర్ర ప్రతాప్ పెరికల జీవన్ కుమార్ గుమ్మడి కుమార్ బాబు మద్దా చిన్న నాంచారయ్య గురందపల్లి రామారావు నల్లూరి వెంకటేశ్వరరావు నాలాది పోతురాజు ఎర్ల గోపిరాజు పెద్దపల్లి జాన్ హానిక్. తదితర న్యాయవాదులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరింటెండెంట్ కారుమంచి కనకాంబరం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సమాఖ్య ప్రతినిధులు చెరుకూరి లక్ష్మణరావు రిటైర్డ్ ఏఎస్ఐ చెన్ను నాగమల్లేశ్వరరావు వాగోలు రమేష్ కంచర్ల జాకబ్ జై భీమ్ రావు భారత్ పార్టీ రేపల్లె మండల కన్వీనర్ కర్ర బాబురావు జిల్లా కమిటీ సభ్యులు నేరుసు వెంకటరావునాయుడు పోతార్లంక శివ వెంకటేశ్వరరావు హెడ్మాస్టర్ ఆవుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మిఠాయిలు పంచిపెట్టారు...

-:శివాలయం పున నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్ పర్తి మండలం డిసెంబర్ (జనం రిపోర్టర్):హాసన్ పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో అనంతపద్మనాభ స్వామి మరియు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాల పున నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు మాజీ జడ్పీ

చైర్మన్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ లకావత్ ధన్వంతిఅనంతరం పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అయ్యగారు వేద మంత్రాలతో ఎమ్మెల్యేని కోఆర్డినేటర్ ని ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుక కుమార్, బండ చంటి రెడ్డి,రామంచ దయాకర్,వట్టే శ్రీనివాస్ రెడ్డి, వట్టే బుచ్చి రెడ్డి,రామంచ ఐలయ్య తో పాటు హాసన్పర్తి మండల, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొత్త కలర్ ఆప్షన్‌లో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా.. మోటరోలా ఎడ్జ్ 50 నియో..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. పాంటోన్ కలర్ మొచ్చా మౌజ్ రంగులో వచ్చే ఏడాది వస్తాయని తెలిపింది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీ+ ఎల్టీపీఓ పోలెడ్ మెయిన్ డిస్ ప్లే, 4-అంగుళాల కవర్ స్క్రీన్, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 6.4 అంగుళాల ఫ్లాట్ ఎల్టీపీఓ పోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి.మొచ్చా మౌజ్ కలర్ ఆప్షన్ లో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మాత్రమే లభిస్తాయి. భారత్ మార్కెట్లో లభిస్తుందా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లు, మోటరోలా ఎడ్జ్ 50 నియో పోన్ నాటికల్ బ్లూ, పయోంకియా, లాట్టే, గ్రిసైల్లె షేడ్స్ లో ఆవిష్కరించారు.మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999లకు లభిస్తుంది. 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీ+ మెయిన్ స్క్రీన్, 4 అంగుళాల ఔటర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ ఎస్పోనీ, 45 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరాలు, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి.

డాక్టర్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డుకు సురేష్ ఎంపిక.....

రామగుండం: (జనం రిపోర్టర్):రామగుండం: డిసెంబర్ 06: దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ వారి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫెలోషిప్, నేషనల్ అవార్డుకు రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షులు , సమత ఫౌండేషన్ సభ్యుడు ముడిమడుగుల సురేష్ ఎంపికయ్యారు. డిసెంబర్ 8న. దేశ రాజధాని న్యూఢిల్లీలో భగవాన్ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎన్ పి సుమనాక్షర్, డాక్టర్ జె సుమనాక్షర్ లు హాజరై దేశంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్పోర్ట్స్ కిట్ ను అందజేసిన బి రామకృష్ణ క్రీడలకు నిలయం మననిజాంపట్నం

బొమ్మిడి రామకృష్ణ

రేపల్లె (జనం రిపోర్టర్):స్థానిక నిజాంపట్నం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు శివన్నారాయణ అధ్యక్షత శుక్రవారం నిజాంపట్నం హైస్కూల్ నుండి రేపు స్టేట్ వైడ్ ఒంగోలులో జరగబోవు కబడ్డీ పోటీలకు నిజాంపట్నం హై స్కూల్ నుండి టీం వెళుతున్న సందర్భంగా క్రీడాకారులకు అండగా నేనున్నానంటూ 15వేల రూపాయల దుస్తులు కిట్టులు ఏర్పాటు చేసి వాళ్లకు బహుకరించి ప్రోత్సహించిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ కార్పొరేషన్ అసోసియేషన్ డైరెక్టర్, మెరైన్ బోట్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ . కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మేము ఇదే హైస్కూల్లో చదువుకున్నాం 8,9 ,10 వ తరగతి వరకు క్రీడల్లో పాల్గొని అనేక రకాల బహుమతుల్ని తీసుకొచ్చి ఆ డబ్బులను స్కూల్ గ్రౌండ్ డెవలప్ చేసుకోవటానికి ఉపయోగించామని తెలియజేశారు నిజాంపట్నం హైస్కూల్ కు గతం నుంచి కూడా క్రీడలకు ఒక ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందని విద్యార్థిని విద్యార్థులకు చెప్పారు. స్కూల్ ప్రహరీ గోడ. వాకింగ్ ట్రాక్ డెవలప్ మరియు విద్యార్థిని విద్యార్థులకు ప్లే గ్రౌండ్ లకు కావలసిన సదుపాయాలు ఏర్పాట్లకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్ర ప్రసాద్,మరియు వారి సోదరులు శివప్రసాదులను సంప్రదించి గ్రాంట్లు తీసుకొచ్చి తప్పనిసరిగా మన స్కూల్ డెవలప్మెంట్ కు ఎంతో తోడ్పడతాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి నాయుడు తాము నరసింహమూర్తి, ఖాదర్బాబు ,జిలాని మరియు ముఖ్య కార్యకర్తలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్):ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మండలంలో పర్యటించారు.

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో 53 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ. దాదాపు 53 లక్షల పైచిలుకు చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలోకి

వచ్చిన ఒక సంవత్సరంలో ప్రజా రంజకపాలను అందిస్తున్నామని అన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. మొదట ఎస్సీ ఎస్టీలకు సొంత స్థలం ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చేకులను సద్వినియోగం చేసుకోవాలని. అనంతరం ఆయన సింగంపేట గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే అంగన్వాడి భవనానికి భూమి పూజ చేశారు. సింగంపేటలో అంగన్వాడి భవనం లేనందున భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ తహసిల్దార్ రవికుమార్ టి పీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ తో పాటు అమరచింత ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వం దళితులకు నష్టం చేస్తే సీఎంను కమిషన్ ముందు నిలబెడతా.....

ప్రభుత్వం దళితుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి....

నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్.....

రామగుండం: (జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 06. తెలంగాణ రాష్ట్రంలో దళితుల పట్ల వివక్ష చూపకుండా వారిని ఆర్థికవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదిగించాలని, అందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ప్రభుత్వానికి సూచన చేశారు. భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ. వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, గోదావరిఖని పట్టణంలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ లతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీలు మంజూరు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అవసరమైతే కమిషన్ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రిని నిలుచోపెడతా అని అన్నారు. 48 నెలలుగా రుణాలకు సంబంధించిన సబ్సిడీలు పడక, లబ్ధిదారుల సిబిల్ నష్టపోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో దళితుల ఆర్థిక అసమానతల గురించి, నివేదికలు తయారు చేస్తున్నామని, దళితులకు ఏ కష్టమొచ్చిన సహించేది లేదన్నారు. వారి ఆర్థిక పురోగతి కోసం అనేక ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రభుత్వపరంగా వాటిని దళిత వర్గాలకు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు.ప్రభుత్వాలు దళిత వర్గాలకు సబ్సిడీలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సాధించేది లేదన్నారు తక్షణమే వారి ఆర్థిక పురోగతి కోసం వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం దళిత వర్గాలకు అండగా ఉండాలన్నారు. ప్రధానమంత్రి మోడీ దశ వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు అని అన్నారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ... దళిత వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులుకోరుకంటి చందర్ మాట్లాడుతూ..విషయములో అట్టడుగు వర్గాల అభివృద్ధి ధ్యేయంగా బాబాసాహెబ్ అంబేద్కర్ నిరంతరం శ్రమించారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వెల్లడించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకునే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం, ఉద్యమ నేత కేసీఆర్ పోరాటం చేశారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ఈ సందర్భంగా గుర్తు చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బి ఆర్ ఎస్ పార్టీ కూడా దేశంలోనే ఏ ప్రభుత్వము సాహసించని విధంగా, హైదరాబాదు నడిఓడ్డున 125 ఫీట్ల విగ్రహం ఏర్పాటుతోపాటు సచివాలయానికి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం పేరు పెట్టడం గొప్ప విషయం అన్నారు, వారి ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కిష్టయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి, కందుల సంధ్యారాణి, పోచం, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రామగుండం ఆర్జీవన్ ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ,, బిఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారం శ్రీనివాస్ కొప్పుల శంకర్ గట్ల రమేష్, మాలెం మధు, ఏఐటీయూసీ నాయకులు రాజయ్య, కరీం, శనిగారపు చంద్రశేఖర్, మద్దెల దినేష్, ఎంఏ గౌస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు కంది చంద్రయ్య, స్వరాజ్యం,కార్పొరేటర్లు ముస్తఫా,కుమ్మరి శ్రీనివాస్ , గాదం విజయనంద్, కృష్ణవేణి, రజిత, మాదిగ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూపాక వెంకటేశ్వర్లు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్లు, గద్దల శశిభూషణ్, ఆకునూరి బాల అంకుష్, పోగుల రంగయ్య, ఎండి నవాబ్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం.

రామగుండం (జనం రిపోర్టర్): రామగుండం:అక్టోబర్ 06. సుప్రభాత వెంచర్ వన్ టౌన్షిప్ కమ్యూనిటీ హాల్ కొర్రెముల నందు శుక్రవారం జరిగిన సమావేశం లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ... నేటి కాలమాన పరిస్థితిలో అతి తక్కువ పెన్షన్ తో బ్రతకడం కష్టంగా ఉండటంతో రిటైర్ ఉద్యోగులకు ఆరోగ్యమే మహా భాగ్యంగా భావించి, "రెనోవా సెంచురీ"హాస్పిటల్ వారి సౌజన్యంతో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ (టాస్కా) వారి ఆధ్వర్యంలో.. ఈ నెల అనగా డిసెంబర్ 13,14వ. తేదీ లలో ఘాట్ కేసర్ మండలం కొర్రెముల లోని సుప్రభా త్ వెంచర్ వన్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కు,వారి జీవిత భాగస్వాములకు, ఇతర రంగాల వయోధికులకు ఉచితంగా గుండె,ఎముకలు, మూత్ర పిండాలు, మహిళలకు గర్భకోశ , క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి ప్రముఖ వైద్యులు సలహాలు ఇస్తారని, ఈ అవకాశం సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియన్ సుప్రభాత్ టౌన్ షిప్ యూనిట్ అధ్యక్షులు బంగారి రాజయ్య ఈ నెల 11న. రవీంద్ర భారతిలో జరుగుతున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో, అధిక సంఖ్యలో వయోధికులు పాల్గొని సమావేశం ను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, కంచె బీరయ్య, రాజనర్సు,కొట్టే మల్లయ్య, ఏ.ప్రభాకర్, రఫిక్, ఎం. సత్యనారాయణ, ప్రతాప్ సింగ్, సర్జిత్ సింగ్, చుక్కల నర్సయ్య,అరుల్ కుమార్, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హసన్ పర్తిలో డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్): ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపెల్లి పవన్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ చేసినటువంటి సేవలు ప్రతి ఒక్కరు గుర్తించి వారి ఆశయాలకోసం పని చేయాలనీ అలాగే ఈ దేశం లో ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో త్యాగాలు చేసి మహిళల హక్కుల కోసం ఎన్నో చట్టాలను రూపొందించి చట్ట సభల్లో అవకాశాలు కల్పించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు, ఇంకా ఈ కార్యక్రమం లో పాల్గొన్న దళిత సీనియర్ నాయకులు కనకం యుగగిరి, ఎమ్మార్పీఎస్ మొదటి ఉద్యమ సీనియర్ నాయకులు బోడ యుగంధర్, ఎం ఎస్ పి నాయకులు రాజరాపు బిక్షపతి, సీనియర్ నాయకులు మేకల రమేష్, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు తాళ్ల రమేష్, మేకల హరిశంకర్, మేకల సదానందం, ఇమ్మడి రాజేందర్, పుల్ల నరేష్, జన్ను కిషన్, ఆరెపల్లి శ్రావణ్, మేకల శోభన్, మట్టెడ వెంకట్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ వడ్డాది శేషగిరి గారి జయంతి సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ

పొదిలి (జనం రిపోర్టర్):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివాహాది శుభకార్యాలయంలో నలుగురికి భోజనం పంపిణీ చేయాలన్న మంచి ఉద్దేశంతో మొదలుపెట్టిన కార్యక్రమం మేము సైతం అనే కార్యక్రమం ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు హైదరాబాద్ వాస్తవ్యులు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ వడ్డాది శేషగిరి గారి జయంతి సందర్భంగా వారి తండ్రి శ్రీ వడ్డాది నియోగి గారు మరియు కుటుంబ సభ్యులు ఫౌండేషన్ కి భోజనం అందడం జరిగింది ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హెూప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో నివసిస్తున్న నిరుపేదలకు అన్నదానం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, శ్రీను, బ్రహ్మారెడ్డి, రాధా తదితరులు పాల్గొన్నారు

దుంపాయి కుంట ఫ్లాట్ల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు సిపిఎం వినతి

అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్):అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దుబాయ్ కుంటలో గత కొన్ని నేళ్లుగా పేదలకు ఫ్లాట్లు ఇవ్వాలని సిపిఎం పోరాడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే వాకిడి శ్రీహరితో అన్నారు. శుక్రవారం అమరచింత పర్యటనలో ఉన్న మక్తల్ ఎమ్మెల్యేను సిపిఎం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జిఎస్ గోపి, వెంకటేష్, అజయ్, బుచ్చన్న ఎమ్మెల్యే తో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అక్కడ పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే తహసిల్దార్ రవికుమార్ తో మాట్లాడుతూ పరిష్కరించాలని అర్హులైన పేదలను గుర్తించి వెంటనే అక్కడ ఫ్లాట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

ఎఐటియుసి కేంద్ర కమిటీ సమావేశంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సెంట్రల్ నాయకులు....

రామగుండం(జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 06. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సింగరేణి ఆర్జీ త్రీ ఏరియా లోని సెంటినరీ కాలనీ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కమిటీ సమావేశం ఆర్జీ త్రీ బ్రాంచి ఆఫీస్ (కే.ఎల్.మహేంద్ర భవన్) లో ఏర్పాటు చేసిన సందర్భంగా, అంబేద్కర్ చిత్ర పటానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజు కుమార్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, కే.సారయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య తో పాటు కేంద్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేడే ముదిగుబ్బ చేపల చెరువు బహిరంగ వేలం

గుడిబండ (జనం రిపోర్టర్):మండలంలోని రాళ్లపల్లి,పంచాయతీలో గల చేపల చెరువులు వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ,కార్యదర్శులు,పరిపూర్ణానందాచారి, లక్ష్మినారాయణ,తెలిపారు. ఈ సందర్భంగా వారు సర్పంచ్,లక్ష్మినారాయణ ,మండల విస్తీర్ణ అధికారి నాగరాజు నాయక్ ల సమక్షంలో 2024-25 ఫసలి సంవత్సరానికి గాను బహిరంగ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఈ వేలం పాటలో పాల్గొనే వారు రాళ్లపల్లి పరిధిలోని మదిగుబ్బ,చెరువుకు,పదివేలు,రూపాయలు,డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని అలాగే గ్రామపంచాయతీకి ఎటువంటి బకాయలు ఉండకూడదని. గ్రామపంచాయతీ షరతులతో వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా ఏడిఏ దామోదర్

అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్):ఎరువుల దుకాణంలో పి ఓ ఎస్ మిషన్లో స్టాక్ ఎంట్రీ చేయాలని గ్రౌండ్ బ్యాలెన్స్ పి ఓ ఎస్ లో ఎలాంటి తేడా రావద్దని జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ ఫెర్టిలైజర్ యజమానులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ప్రతి వారం తనిఖీలో భాగంగా అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని రెండు ఎరువుల దుకాణాలు, మండలంలోని చింత రెడ్డి పల్లి లో ఓ ఎరువులు దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులోని రికార్డ్స్, స్టాకును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతివారం ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరుగుతుందని అందులో భాగంగానే శుక్రవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా విత్తనాలు సరఫరా చేయాలని ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ లను మెయింటెనెన్స్ చేయాలని సూచించారు. లేనిపక్షంలో శాఖపరమైన చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మల్లేష్ ఫర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చిస్తున్న పోలీసులు

భారత రాజ్యాంగం దేశప్రజలు వరం

రేపల్లె (జనం రిపోర్టర్):రేపల్లె పోలీస్ స్టేషన్ అవరణలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతివేడుకలు ఘనంగా సీఐ మల్లికార్జున రావు ఆధ్వ ర్యంలోనిర్వహించారు శుక్రవారంఅంబేత్కర్ వర్ధనిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సీఐ మల్లికార్జున రావు మాట్లాడుతూ ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనంపై అలుపెరుగని పోరు చేసిన భారతరత్నడా. బి. ఆర్ అంబేద్కర్ అన్నారు వర్ధంతిసందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాము.అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

బిఆర్ అంబేద్కర్ మహాశయుని ఆశయాలని కొనసాగిద్దాం

నార్పల: (జనం రిపోర్టర్):భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీనుగా రామాంజనేయులు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఉన్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. సమ సమాజ స్థాపన కోసం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అంబేద్కర్ మహాశయులు కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు రాజు, రామయ్య, కేశేపల్లి రాజు, రామకృష్ణ, వెంకట్రాముడు, కిష్టప్ప, బాల కుళ్లాయప్ప, రాజు, ఓబులేసు, నారాయణస్వామి పాల్గొన్నారు.

అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

మొగల్తూరు,(జనం రిపోర్టర్):భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రతీ ఒక్కరూ ఆదర్శం గా తీసుకోవాలని మండల మాలమహానాడు అధ్యక్షుడు మైలా బత్తుల రాంబాబు తెలిపారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మాలమహానాడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా జడ్పీటీసీ తిరుమాని బాపూజీ, కొత్తాట సర్పంచ్ పడవల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మామిడిశెట్టి సత్యనారాయణ, మాజీ ఎంపిపి కత్తిమండ ముత్యాలరావు, ముక్కు పుల్లయ్య నాయుడు, మాలమహానాడు జిల్లా నాయకులు పడవల సత్యనారాయణ, కాకర ప్రసాద్. డొల్లా రత్నంరాజు, ఇంజేటి దానం, మద్దూరి పెద్దిరాజు, బొడ్డుపల్లి సుబ్బారావు, కొత్తపల్లి నాగరాజు, మెండి రాజేష్, నల్లి నాగరాజు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వైభవోపేతంగా శ్రీ లక్ష్మీనరసింహ ప్రాణ ప్రతిష్ట

నార్పల: (జనం రిపోర్టర్):మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితులు, అశేష భక్తజన సందోహం మధ్య శనివారం వైభవోపేతంగా జరిగింది. లక్ష్మీ నరసింహ విగ్రహ ప్రాణ ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవం, పుష్పాభిషేకం తదితర కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు, మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, టిడిపి మండల నాయకులు విజయ్ కుమార్ (బాబు), జి సి బాబు, సాలెహ హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సమీప గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తాదులు హాజరయ్యారు. వీరబ్రహ్మేంద్రస్వామి, సంకేపల్లి సత్యనారాయణ తదితరులు కార్యక్రమాల్ని పరివేక్షించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి

నార్పల: (జనం రిపోర్టర్):భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జనసేన నాయకులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ మాట్లాడుతూ... బిఆర్ అంబేద్కర్ మహాశయులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వారి హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు. సమసమాజ స్థాపన కోసం అనితర కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తుపాకుల భాస్కర్, రహంతుల్లా, వినోదం లోకేష్, గంజికుంట సోమనాథ్, సంగా అశోక్, చరణ్ కుమార్, రామాంజనేయులు ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం.

మొగల్తూరు.(జనం రిపోర్టర్):షష్టి మహోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని సుబ్రహ్మణేశ్వరస్వామి వారి కళ్యాణాలను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వ హించారు. రామన్నపాలెం పంచాయతీ ఆబోతుతిప్ప, మొగల్తూరు పంచాయతీ ఉచ్చింత కాలువ. గరువు, ముత్యాలపల్లి, వారతిప్ప, కోమటితిప్పు, కాళీపట్నం, కెపిపాలెం గ్రామాల్లోని గల ఆలయాల్లోని శ్రీవల్లిదేవసేనా సమేత సుబ్రహ్మణేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వ హించారు. పలు గ్రామాల్లో స్వామి వారిని కళ్యాణంకు ముందు పల్లకిలో ఊరేగించారు. శనివారం ఆలయాల వద్ద షష్టి వేడుకలకు చలువ పంది రలు వేసి భక్తుల దర్శనాలకు పూర్తి ఏర్పాట్లు చేశారు.

అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

,నార్పల,(జనం రిపోర్టర్): మండలంలో పంచాయతీ కార్యాలయంలో ఆవరణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి.68.వర్ధంతి నివాళులు అర్పించినటువంటి ప్రజా సంఘాల నాయకులు ఏపీ ఎంఆర్పిఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అంబేద్కర్ ఒక కులానికి ఒక మతానికి చెందిన వాడు కాదు సంపన్న కులాలకు చెందిన వాడు దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి రాజు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిగిజర్ల రామయ్య కేసేపల్లి రాజు రామకృష్ణ వెంకట్రాముడు కిష్టప్ప బాల కుళ్లాయప్ప రాజు ఓబులే నారాయణస్వామి మరియు ఇతరులు పాల్గొన్నారు

అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహానేత

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

ఏలూరు(జనం రిపోర్టర్):ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో కొనియాడారు. ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహా మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎస్సీ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సమర్థవంతమైన పాలన చేస్తున్నట్లు ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఏలూరు నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెద్దడా వెంకటరమణ, టిడిపి ఐదో డివిజన్ ఇన్ ఛార్జ్ దొడ్డిగర్ల సుభా మల్లిక్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి మౌనం పాటించిన శ్లోక స్కూల్

కుక్కునూరు(జనం రిపోర్టర్):ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం శ్లోక స్కూల్ లో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి కరస్పాండెంట్స్ మాదినేని శ్రీనివాసరావు, పిచ్చుక మనోజ్ పూలమాలలు వేసి ఆ మహానీయుడికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని, ఆయన గొప్ప రాజ్యాంగ నిర్మాత అని, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, మనమందరం నీతి నిజాయితీలతో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నదని అంబేద్కర్ జీవితమే ఒక గొప్ప నిదర్శనమని ఆయన అడుగుజాడల నడుచుకోవాలని, విద్యార్థులకు కలస్పాండెంట్స్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్లోక స్కూల్ యజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

మత్స్యకార సొసైటీ ఏకగ్రీవం

మొగల్తూరు (జనం రిపోర్టర్): కోమటి తిప్ప ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవం అయ్యింది. కోమటి తిప్ప ఫిషర్ మెన్ సొసైటీ అధ్యక్షుడుగా కొప్పాడి బాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా తిరుమాని పూర్ణచంద్రరావు, కార్యదర్శిగా కొల్లాటి .యేసురాజు లతోపాటు మరో ఆరుగురు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని మాజీ సర్పంచ్ అల్లూరి. రంగరాజు, తిరుమాని.చక్రవర్తి, కోల్లాటి రాంప్రసాద్ తదితరులు అభినందించారు.

యుద్ధ ప్రాంతాల నుంచి 24,408 మంది భారతీయులు,

విదేశీయులను సురక్షితంగా తరలించాం ఎంపీ పుట్ట మహేష్ కుమార్

ఏలూరు(జనం రిపోర్టర్): ఏలూరు ఎంపీ పొట్ట మహేష్ కుమార్ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడి. లి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి. గడిచిన ఐదేళ్లలో ఆఫ్ఘనిస్తాన్, ఉక్రెయిన్, సూడాన్, ఇజ్రాయెల్, హైతీలలో యుద్దాల వల్ల చిక్కుకుపోయిన 24,017 మంది భారతీయులు, 391 మంది విదేశీ పౌరులను మొత్తం 24,408 మందిని సురక్షితంగా తరలించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లోక్ సభలో ప్రకటించారు. గత ఐదేళ్లలో వివిధ అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాలలో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తరలించడానికి దౌత్యపరంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలపై పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఆపరేషన్ గంగా కార్యక్రమంలో భాగంగా ఉక్రెయిన్ నుంచి 682 మందిని, ఆపరేషన్ కావేరీలో భాగంగా సుడాన్ నుంచి106 మందిని, ఆపరేషన్ అజయ్ లో భాగంగా ఇజ్రాయిల్ నుంచి 45 మందిని ఏపీకి చెందిన మొత్తం 833 మందిని సురక్షితంగా స్వదేశానికి తరలించినట్లు మంత్రి బదులిచ్చారు.యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 2021 నుంచి ఇప్పటి వరకు రూ.181.46 కోట్లు ఖర్చు చేశామని, విదేశాలలో ఉన్న భారతీయుల భద్రతకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, అక్కడ చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా తరలించడానికి భారత ప్రభుత్వం దౌత్య మార్గాల ద్వారా ఇతర దేశాలతో సంప్రదింపులు జరుపుతుందని మంత్రి తెలిపారు.గత ఐదేళ్లలో అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాల్లో అనవసరమైన ప్రయాణాలను నివారించేందుకు భద్రతా మార్గదర్శకాల మేరకు భారతీయులను హెచ్చరించడానికి, ముఖ్యంగా అస్థిర ప్రాంతాలలో పరిణామాలకు అవసరమైన విధంగా ప్రభుత్వం సలహాలను జారీ చేస్తుందని, విదేశాలలో ఉన్న భారతీయులు ఎప్పటికప్పుడు సంప్రదించడానికి వీలుగా భారతీయ మిషన్లు హెల్ప్ లైన్ నెంబర్లు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు.

: అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమిద్దాంలి

ఎల్లాపూర్ గ్రామఅంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్ర తిరుపతి

హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్): ప్రపంచ మేధావి నవయుగ పురుషుడు భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించి హక్కులను సాధించుకుందామని,మనువాధుల చేర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకొవాల్సిన బాధ్యత మనపై ఉందని ఎల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్ర తిరుపతి పిలుపునిచ్చారు.శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్ ఎల్లాపూర్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా మహానీయుని విగ్రహానికి వద్ద కొవ్వొత్తులు వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎర్ర తిరుపతి మాట్లాడుతూ... భారత దేశ ప్రజలకు తన ఆరోగ్యం పూర్తిగా క్షిణిస్తున్న, అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగం రూపంలో హక్కులను ప్రవేశ పెడితే కొంతమంది మనువాధ శక్తులు రాజ్యాంగాన్ని మార్చేకుట్రలు చేస్తున్నారని,భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని, హక్కు లను కాపాడుకోని,ప్రశ్నించేతత్వాన్ని పెంపోందించుకోవాలన్నారు.ఈరోజు దేశ ప్రజలందరికి చీకటి రోజని తను మరణించి రాజ్యాంగం రూపంలో మనకు వెలుగులు ప్రసాదించారన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం , ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రకాష్ ఎర్ర చేరలు,, వైస్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల రాజయ్య, సాంబయ్య, భిక్షపతి, గోలి వెంకట్ రంగారెడ్డి, ఎర్ర రమేష్, మోతె మధుసూదన్ రెడ్డి, శ్రీపెల్లి సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమిద్దాం

జయగిరి గ్రామఅంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రేణుకుంట్ల అశోక్

హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్): ప్రపంచ మేధావి నవయుగ పురుషుడు భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్యమ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించి హక్కులను సాధించుకుందామని,మనువాధుల చేర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకొవాల్సిన బాధ్యత మనపై ఉందని జయగిరి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పిలుపునిచ్చారు. జయగిరిలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా మహానీయుని విగ్రహానికి వద్ద కొవ్వొత్తులు వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజారపు బిక్షపతి మాట్లాడుతూ భారత దేశ ప్రజలకు తన ఆరోగ్యం పూర్తిగా క్షిణిస్తున్న, అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగం రూపంలో హక్కులను ప్రవేశ పెడితే కొంతమంది మనువాధ శక్తులు రాజ్యాంగాన్ని మార్చేకుట్రలు చేస్తున్నారని,భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని, హక్కు లను కాపాడుకోని,ప్రశ్నించేతత్వాన్ని పెంపోందించుకోవాలన్నారు.ఈరోజు దేశ ప్రజలందరికి చీకటి రోజని తను మరణించి రాజ్యాంగం రూపంలో మనకు వెలుగులు ప్రసాదించారన్నారు.ఈ కార్యక్రమంలో జయగిరి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, మాజీ జెడ్పిటిసి కొత్తకొండ సుభాష్ గౌడ్, పోగుల బాబు, నదునూరి రాజు, ఆర్ సంజీవ తదితరులు పాల్గొన్నారు

అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట

నార్పల,(జనం రిపోర్టర్): శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట బ్రహ్మేంద్ర స్వామి అధ్యక్షతన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి హెూమాలు, కలశ పూజలు, నవగ్రహాది పూజలు, గణపతి పూజ, స్వామివారి కళ్యాణం తదితర పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలన్నీ అర్చకుడు సంకేపల్లి సత్యనారాయణ శర్మ మరియు వారి బృందం ఆధ్వర్యంలో జరిగినవి. ఈ సందర్భంగా భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి రావడం జరిగినది. వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. అనంతరం స్వామివారిని సతీసమేతంగా గ్రామం మొత్తం ఊరేగించారు. ఊరేగింపు వేడుకలో అయ్యప్ప మాల ధారణ స్వాములు, శివ మాల స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

అమరచింత వనపర్తి(జనం రిపోర్టర్):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మాల మహానాడు అంబేద్కర్ జాతర కమిటీ నాయకులు విష్ణువర్ధన్ అజయ్ విజయ్ రామ్మూర్తి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కిందని వారు. దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కు ఆస్తి హక్కు ఓటు హక్కు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఆయన ఆశలు సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రాములు శేఖర్ రమేష్ నరేష్ వెంకట స్వామి సాంసన్ ఉపాధ్యాయులు షేక్ మమ్మద్ షేక్ మమ్మద్ భార్గవ్ ఉష తోపాటు పలువురు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు అభివృద్ధి

వేలేరుపాడు(జనం రిపోర్టర్):ఏలూరు జిల్లా పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు అభివృద్ధి..వేలేరుపాడు మండలంలోని పాత పుచిరల గ్రామంలో ఉన్న పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థులు,ఉద్యోగస్తులు,గ్రామస్తులు అందరు కలిసి విరాళాలతో పాఠశాల చుట్టూ ప్రక్కల ఇనుప కంచెను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంధర్భంగా స్కూల్ చైర్మన్ పోట్ల మోహన్,వైస్ చైర్మన్ బంధం వెంకట రమణ మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వలన పశువులు సైతం రాత్రి సమయంలో అక్కడే ఉంటడం వలన పరిశుభ్రత లోపించింది.మరియు విద్యార్థులకు రక్షణ లేకుండాపోయింది .ప్రస్తుతం ఉన్న స్కూల్ కమిటీ సభ్యులు అందరు కలిసి గ్రామంలో ఉన్న అందరితో చర్చించి నిర్ణయం తీసుకున్నారు.ప్రతి ఒక్కరూ కూడా ముందుకు వచ్చి వారి వారి సహాయ సహకారాలు అందజేశారు. దీని వలన పాఠశాల ఆవరణం చుట్టూ సిమెంట్ పోల్స్ తో ఇనుప కంచెను ఏర్పాటు చేయడం జరిగింది.దీనికి సహరించిన ఉపాధ్యాయులు సుస్మిత గారికి,మరియు గ్రామస్తులకు గ్రామంలో ఉన్న ఉద్యోగస్తులందరికి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా స్కూలు ప్రగతి పథంలో ముందుకు నడిపే విధంగా ఉంటామని అన్నారు.

భారతరత్న బిఆర్ అంబేద్కర్ కలల్ని నిజం చేద్దాం

నార్పల: (జనం రిపోర్టర్):మండలంలోని దుర్గం పార్టీ పాఠశాల ప్రాంగణంలో సిద్ధ రాచర్ల సర్పంచ్ రామాంజనేయులు శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. దేశ ప్రజలందరికీ సమాన హక్కులు బాధ్యతల్ని అంబేద్కర్ మహాశయుడు కల్పించారని తెలిపారు. దేశ ప్రజలందరికీ కుల, మతాలకతీతంగా సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రసాదించారని తెలిపారు. దేశానికి ఎనలేని సేవల్ని అంబేద్కర్ అందించారని, ఆయన కలల్ని నిజం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు



టి నరసాపురం(జనం రిపోర్టర్):ఏలూరు జిల్లా టి. నరసాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు మరియు మండల ప్రోగ్రామింగ్ కమిటీ చైర్మన్ నవీన్ సమక్షంలో మండల ప్రధాన కార్యదర్శి దించినాల బ్రహ్మం తెడ్లం పార్టీ ప్రెసిడెంట్ ప్రసాద్ తెలుగుదేశం సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్ తెడ్లం గ్రామములో కూటమి పార్టీ తరుపున శంకరనేత్రాలయ ఏలూరు వారు అధ్వర్యం లో గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు చేపించడం జరిగింది

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్): ఈరోజు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన కులాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ భారతదేశంలో ఉన్నటువంటి నిమ్న జాతి ప్రజల కోసం ఆనాడే బ్రిటిష్ పాలకులతో కొట్లాడి చదువుతోపాటు స్వతంత్రం కావాలని ఈ దేశంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పాలకులు సైమన్ కమిషన్ గో బ్యాక్ అంటే సైమన్ కమిషన్ ని స్వాగతించిన ఇచ్చిన గొప్ప మేధావి అంబేద్కర్ అని అన్నారు అంతేకాకుండా దేశంలో ఉన్నటువంటి కొంతమంది అగ్రవర్ణాల రాజకీయ నాయకులు ఓటు హక్కును గాంధీ లాంటివారు సంపన్నులకు అగ్రవర్ణాలకే ఉండాలని అంటే అంబేద్కర్ ఈ దేశంలో ఉన్నటువంటి కుబేరుడు నుండి కూటికి లేని పేద ప్రజల వరకు ఓటు హక్కును కల్పించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు అంతేకాకుండా స్వాతంత్ర అనంతరం 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్గా వ్యవహరిస్తూ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులకు పూర్తి చేసిన గొప్ప మేధావని ఆనాడే నమ్మి జాతి ప్రజలకు రిజర్వేషన్లు కల్పించిన గొప్ప ప్రపంచ మేధావి గొప్ప మనసున్న మానవతావాది అని అన్నారు ఆయన యొక్క వర్ధంతిని పురస్కరించుకొని జైగర్ గ్రామంలో పండుగ వాతావరణం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొత్తకొండ సుభాష్ గౌడ్ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచ్ రేణు కుంట్ల అశోక్, హసన్పర్తి మాజీ గ్రామ అధ్యక్షులు పుల్ల రవీందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నందిపాక రవీందర్ మాదిగ,ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు మంద వీరస్వామి మాదిగ,పోగుల బాబు మాదిగ,తాళ్ల పెల్లి సదానందం గౌడ్, రేణు కుంట్ల ప్రశాంత్, కుల పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు

వైసీపీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘననివాళి

(కనిగిరి(జనం రిపోర్టర్):కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 68వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం వైసీపీ శ్రేణులు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.అంబేద్కర్ వంటి మహనీయుడు ఆశయాల అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,జడ్పిటిసి కస్తూర్ రెడ్డి,ఎంపీపీ దంతులూరి ప్రకాశం,మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి,ఎస్సీ సెల్ నాయకులుకటికల వెంకటరత్నం,మాజీ ఏఎంసి చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, వెలిగండ్ల మండల పార్టీ సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యాలరావు, వైస్ ఎంపీపీ గాలబోయిన ధనుంజయ,సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, హనుమంతునిపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,సిఎస్పురం మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, వార్డ్ కౌన్సిలర్లు మురళి,దేవరాజు,పులి శ్రీనివాసరెడ్డి,వెంకటస్వామి రెడ్డి,పార్టీ నాయకులు అడ్వకేట్ మోహన్, డాక్టర్ నాయబ్ రసూల్,ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, సిగా కృష్ణా రావు, మారెళ్ళ సర్పంచ్ వెంకట్రావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి,అలవలపాడు వెంకట్ రావు చౌదరి,శీను,టౌన్ ఎస్సీ సెల్ నాయకులు చింతకుంట్ల కిషోర్,గండూరి మధు,దాసరి ఓంకార్, పలుకూరి భాస్కర్, దర్శి ఫణి కుమార్, మాజీ డైరెక్టర్ షేక్ రెహమాన్,బొట్టు శీను, యెహోషువ,మహిళ నాయకులు నాగమణి, సుస్మిత, షకీలా, తదితరులు పాల?

పేద ప్రజల గుండెల్లో డాక్టర్ బాబాసాహెబ్

అంబేద్కర్ ఎప్పుడు ఉంటాడురేనుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ

హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్): ఎల్లాపూర్ 65 డివిజన్ 68వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు రేనుకుంట్ల దుర్గా ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ ఈ భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయి అంటే దానికి కారణం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ తాను భారత దేశంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికి సమానంగా లౌకికత్వం తో రాజ్యాంగాన్ని రచించారు ఇందులో భాగంగా స్త్రీల హక్కుల కోసం పోరాడిన వారికి హక్కులు సాధించడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును సంపాదించి పెట్టాడు ఈ దేశంలో కార్మికులకు 12 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు కుదించడం జరిగింది అదే సమయంలో చదువుకున్నటువంటి దళిత పిల్లలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను చూడకపోవచ్చు కానీ మా దళిత విద్యార్థి మేధావులలో చిరస్థాయిగా గుండెల్లో నిలిచి ఉంటారు అని అన్నారు ఈ కార్యక్రమంలో వెళిసోజు రమణాచారి,బుచ్చి రాములు, రవీంద్ర చారి, కల్వచర్ల నాగరాజు. ఎర్ర నాగరాజు, మున్సిపల్ జవాన్ సుజాత మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్

రైతుసమస్యల పరిష్కారించేదుకు రెవిన్యూ సదస్సులు

రేపల్లె(జనం రిపోర్టర్):గౌరవనీయులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముందు చూపుతో రైతు లు నష్ట పోకూడదు, ప్రతి రైతు కూడా తన భూమిని సొంత కొడుకు తో సమానముగా చూసుకుంటాడు అనే ఉద్దేశ్యముతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాల పరిష్కారమే అజెండాగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు రేపల్లె రూరల్ మండలం మొర్ల వారి పాలెం గ్రామంలో లిరాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖమాత్యులు లిశ్రీ అనగాని సత్యప్రసాద్ గారి సలహా సూచనల మేరకు, అనగాని శివ ప్రసాద్ ఆధ్వర్యంలో రేపల్లె మండల ఎం ఆర్ ఒ ఎం శ్రీనివాసరావు , జిల్లా స్పెషల్ ఆఫీసర్ శేషగిరి బాబు , ఇతర మండల అధికారులు పాల్గొని అర్జిదారుల నుండి వినతి పత్రాలు స్వీకరించి వాటికి కొద్ది రోజులలోనే పరిష్కారము చూపుతామని భరోసా ఇచ్చి నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ శ్రీమతి యార్లగడ్డ లక్ష్మీ సోమశేఖర్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి అర్జీలు స్వీకరించారు ఈకర్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు వెళ్తాం...

ఏపీ ఎమ్మార్పీఎస్ రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు సాకే నరసింహులు

శ్రీ సత్య సాయి జిల్లా(జనం రిపోర్టర్):కనగానపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతిని ఏపీ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎస్పై మహమ్మద్ రిజ్వాన్ , హాజరై భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వేపకుంట పోతన్న.తూముచెర్ల ఆంజనేయులు. ముగుతాపురం మూర్తి.తగరకుంట అంకన్న.కనగానపల్లి రవి. కొండపల్లి సూరి. సుబ్బరాయుడు. నారాయణస్వామి. హనుమంతు.జోగి నారాయణ తదితరులు పాల్గొన్నారు

హరీష్ రావును కౌశిక్ రెడ్డిని అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం బండి రజిని కుమార్

హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్):హాసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజని కుమార్ మరియు 66వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మానాయకులపై అక్రమ అరెస్టులను చేయడం వారి ప్రవర్తనకే వదిలేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కుతూ ప్రజలను మభ్యపెడుతున్న ఈ ప్రభుత్వానికి ఎండగట్టే రోజు తప్పకుండా వస్తుందని ఈ అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదని ఈ ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లి వారి అక్రమాలను ప్రజలకు తెలియపరుస్తామని రాబోయే రోజుల్లో మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు అన్ని విధాల ఆదుకుంటారని తెలియజేశారు.ఈ సమావేశ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, సమన్యాయ కమిటీ సభ్యులు బోడ యుగంధర్, ఇమ్మడి రాజేందర్, గిన్నార రవీందర్, 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, జన్ను కిషన్,ఆరెపల్లి శ్రావణ్ ,చాతల్ల వేణుగోపాల్, మేకల శోభన్ బాబు,పుల్ల నరేష్, నల్లకిరణ్, కార్యకర్తలు నాయకులు సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచన విధానం నేటి యువతకు స్ఫూర్తిధా యకం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సభలో ఎమ్మెల్యే ఉగ్ర, వరికూటి నాగరాజు

(కనిగిర్తి(జనం రిపోర్టర్):భారతరాజ్యంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశ్యజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి యువతకు స్ఫూర్తిధాయకమని కనిగిరి శ్యాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహరెడ్డి మరియు జనసేన కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి వరికూటి నాగరాజు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఒంగోలు బస్టాండ్ సమీపంలోఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వారు పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మనమదరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని ఆయన ఆశయాలు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే అరెస్టులా..? బీఆర్ఎస్ నేతల అరెస్టులు అక్రమం..!

అందర్ని బేషరతుగా విడుదల చేయాలి...!

నవాబుపేట్ మండల అధ్యక్షులు అంతన్నోల్ల దయాకర్ రెడ్డి...!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ (జనం రిపోర్టర్):సీఎం రేవంత్ రెడ్డి మార్పు మార్పు అన్నడుఏం మార్పు తెచ్చిండు నిర్బంధాలు, అక్రమ అరెస్టులలే మార్పు అని నవపేట్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంతన్నోల్ల దయాకర్ రెడ్డి ప్రశ్నించారు.శుక్రవారం నవాబుపేట మండలంలో టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల స్వేచ్ఛను హరిస్తోందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నేతలను రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధిస్తోందని కెటిఆర్ మండిపడ్డారు. దళిత బందు తొలగించి అంబేద్కర్ అభయహస్తం తెస్తామన్నారని, ఇప్పటివరకు ఎందుకు తీసుకరాలేదని అడిగారు. దళితబంధు అడిగిన వారిపై దండిగా కేసులు పెడుతున్నారని విమర్శలు గుప్పించారు.అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీప్రధాన కార్యదర్శి పోలీస్..మహేశ్వర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతకుమార్,కోశాధికారి జగన్ రెడ్డి, కార్యదర్శి మాణిక్య రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు కావలిరాజు, ప్రధాన కార్యదర్శి పాల బూత్ సంతోష్,నాయకులు దానఅనిల్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన పోలవరం తాసిల్దార్ సాయి రాజా

పోలవరం(జనం రిపోర్టర్):ఏలూరు జిల్లా పోలవరం మండల తాసిల్దార్ భారత రత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సముద్ధరణకు ఆజన్మాంతం పాటుపడిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శప్రాయుడు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన తరతరాలకు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారు. భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారు. దళిత జాతి తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ ప్రాత:స్మరణీయుడు. ఆయన చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలి. ఆయన వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలి. అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏలు, అర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి

ఎటపాక్త(జనం రిపోర్టర్):చింతూరు, డిసెంబర్ 06: స్థానిక చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని చరిత్ర విభాగం, రాజనీతి శాస్త్ర విభాగం మరియు జాతీయ సేవా విభాగం (యన్.యస్.యస్) అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం విద్యార్థినీ

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసారన్నారు. బాల్యంలో అడుగడుగునా అవమానాలను , పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయం కృషితో, స్వీయ ప్రతిభతో ఎంతో ఎత్తుకు ఎదిగారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాదిపతి యస్.అప్పనమ్మ మాట్లాడుతూ రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షునిగా ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు యన్. రమేష్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా పేరు గాంచిన గొప్ప జ్ఞానం ఉన్న వ్యక్తి అని శ్లాఘించారు. చరిత్ర విభాగాధిపతి బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశం 1956 డిసెంబర్ 6 వ తేదిన ఒక గొప్ప రాజనతిజ్ఞుడ్ని కోల్పోయిందన్నారు.ఈ కార్యక్రమనికి వైస్ ప్రిన్సిపాల్ యమ్. శేఖర్, అధ్యాపకులు జి.వెంకటరావు, ఆర్.సిహెచ్.నాగేశ్వరావు, కె. శైలజ, జి.హారతి, యస్.అప్పనమ్మ, కె.శకుంతల, కె . శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి జి.సాయికుమార్ ఆర్. మౌనిక, పి.సుభద్ర తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..

అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం బిటిఏ నాయకులు దద్దాల శ్రీనివాస్

(కనిగిర్తి(జనం రిపోర్టర్):భారతరాజ్యంగ నిర్మాత ప్రపంచమేధావి బడుగు బలహీన వర్గాల ఆశ్యాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని బిటిఏ జిల్లా నాయకులు దద్దాల శ్రీనివాస్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు బస్టాండ్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి బిటిఏ సంఘ ఉపాధ్యాయులతో కలిసి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన రసించిన రాజ్యాంగం వలనే నేడు మనం స్వేచ్ఛ, స్వతంత్రంతో సమాజంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం యువత అంబేద్కర్ అడుగు జాడల్లో నడిసి ప్రజాశ్రేయస్సుకోసం పాటు పడాలని కోరారు. అంబేద్కర్ యొక్క ఆశయ సాధనకోసం బహుజన టీచర్స్ అసోసియేషన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిటిఏ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ముగిసిన రైల్వే కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికలు

నందలూరు,్త(జనం రిపోర్టర్):నందలూరు రైల్వే కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రైల్వే కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికలు శుక్రవారంతో ముగిశాయి. 391 మంది రైల్వే కార్మిక ఓటర్ల లో మొదటిరోజు 214, రెండవ రోజున 117, మూడవ రోజున 15 మంది మొత్తం 346 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక్కడి బ్యాలెట్ బాక్స్ లను గుంతకల్ తరలించనున్నారు. ఈ ఎన్నికలకు పోలింగ్ ఆఫీసర్ గా మధుసూదన్ రావు, పోలింగ్ సూపరిండెంట్ శివలింగం, పోలింగ్ అసిస్టెంట్ గా లక్ష్మి నారాయణ లు వ్యవహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ త్రివేణి, జి ఆర్ పి ఎస్సై శ్రీనివాసరావు, స్థానిక ఎఎస్ఐ శంకర్ నాయక్, జిఆర్పి పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. దేశవ్యాప్తంగా 17 రైల్వే జోన్లలో జరిగే ఎన్నికలలో 5 కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయి.35 శాతం ఓట్లు వచ్చిన యూనియన్లకు గుర్తింపు లభించనుంది.

చెరువుకు నీరు తరలించే పనులు ప్రారంభం

నందలూరు,్త(జనం రిపోర్టర్):మండలంలోని పాటూరు చెరువుకు చెయ్యేరు నుండి నీరు తరలించే పనులను శుక్రవారం చేపట్టారు. ఏటి నుండి చెరువుకు నీరు వచ్చే ఎగువ కాలువ పూడికతీత పనులను ఎక్స్కేటర్ సహాయంతో మొదలుపెట్టారు. ఈ పనులు పూర్తయిన వెంటనే చెరువు జలకలను సంతరించుకోనుంది. అదేవిధంగా కన్యక చెరువు కూడా నీరు అందించే పనులను చేపట్టాలని నాగిరెడ్డిపల్లె, నందలూరు పంచాయతీల ప్రజలు కోరుకుంటున్నారు. ఈ పనులు చేపట్టకపోతే ఏరులో నీరు వృధాగా వెళ్లిపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రామగుండం ఎన్టిపిసి సందర్శించిన ఎన్టిపిసి డైరెక్టర్ ఆపరేషన్స్ రవీంద్ర కుమార్...

రామగుండంత(జనం రిపోర్టర్):శుక్రవారం రామగుండం ఎన్టిపిసి ప్లాంట్,తెలంగాణ ప్లాంట్ లో ఎన్టిపిసి డైరెక్టర్ ఆపరేషన్స్ రవీంద్ర కుమార్ పర్యటించారు.తెలంగాణ కోల్ భవన్ ప్రారంభోత్సవంతో పర్యటన లో భాగంగా , 40 ఏళ్ల రామగుండం చరిత్రను వివరించే హెరిటేజ్ సెంటర్, రామగుండం తెలంగాణను సాంకేతికతలు. అనంతరం డైరెక్టర్ (ఆపరేషన్స్)తో యువ ఎగ్జిక్యూటివ్స్, యూనియన్స్, అసోసియేషన్స్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఇంటరాక్షన్ మీటింగ్ నిర్వహించబడింది.పరస్పర చర్య సమయంలో అతను ఎన్టిపిసి యొక్క విజయాలను అలాగే కృత్రిమ మేధస్సు వినియోగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో రిజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామగుండం తెలంగాణ కేదార్ రంజన్ పాండు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఓ ఎస్ ఏకే.మనోహర్, దక్షిణ ప్రాంతానికి చెందిన ఇతర ప్రముఖులు, జనరల్ మేనేజర్లు ఇతర విభాగాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

నందలూర్తు(జనం రిపోర్టర్):బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, నాగిరెడ్డిపల్లిమేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ కూడలిలోని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరణం తీరని లోటు అని అన్నారు. ఆయన ఆశయాలు కనుగుణంగా అందరం ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోడపోతుల రాము, గ్రామ నాయకులు వేల్పుల సైల కుమార్, ఎముక దుర్గయ్య, నాయన పల్లి ఆదినారాయణ, షేక్ మౌలా, మోడపోతుల సుధాకర్ పెనుబాల నాగసుబ్బయ్య, ఈరి కిరణ్ కుమార్, మెహర్, సురేష్, తుమ్మాది శివకుమార్, పో మ్మల శివకుమార్, బాబు, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

నందలూర్తు(జనం రిపోర్టర్):రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. మండలంలోని పాటూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి పలు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు కేసులు, ముటేషన్, నదులు, చెరువులు, కాలవ ఆక్రమణలు, తోపాటు ఇంటి, భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుల నందు ఎటువంటి రుసుము తీసుకోకుండా అన్ని రెవెన్యూ సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సర్పంచ్ అక్కిరెడ్డి స్వరూప రెడ్డి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, శీను, స్పెషలాఫీసర్ ముజీబ్ భాష, తహసిల్దార్ అమర్నాథ్, పంచాయతీ సెక్రెటరీ మమత, జూనియర్ అసిస్టెంట్ సిద్దిక్, మండల సర్వేయర్ ప్రభాకర్, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైన వీణదారి విద్యార్థి

చొప్పదండ్తి(జనం రిపోర్టర్):అవినీతి నిర్మూలన పై పౌరుల పాత్ర అనే అంశం గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీల లో ద్వితీయ బహుమతి పొంది జిల్లా స్థాయి కి మా విద్యార్థి ఎంపికయ్యారని వీణదారి పాఠశాల ల కరెస్పాండంట్ తిప్పర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతు....డిసెంబర్ 3 నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో గురువారం అవినీతి నిర్మూలన పౌరుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో మండల కేంద్రంలోని వీణాధరి పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి కూన సాత్విక్ ప్రతిభ చూపి ద్వితీయ స్థానములో నిలిచి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ విద్యార్థిని అభినందించారు.

వైయస్సార్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి.

పొన్నూరు ్త(జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పొన్నూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ,పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల, పార్టీ శ్రేణులు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యుత్తమ రాజ్యాంగం రచించిన మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఎంపీపీ భవనం పద్మలీల మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని అనుసరించటం అంబేద్కర్ మన దేశంలో జన్మించటం దేశానికి గర్వకారణమని ఆయన చూపిన బాటను ప్రతి ఒక్కరు ఆచరించాలని అన్నారు. అణగారిన వర్గాల కోసం అహర్నిశలు పోరాడిన అంబేద్కర్ జీవితం మహోన్నతమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు , నాజరు, గేరా సంజీవ్ , వెంకటసుబ్బయ్య, ముత్రాజ్ , పీర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి ఈనెల 11న ఆరోగ్యశాఖమంత్రి కనిగిరికి వస్తున్నారు

(కనిగిర్తి(జనం రిపోర్టర్):ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న రెవిన్యూసదస్సులు గత ప్రభుత్వంలో భూ బాధితులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి శ్యాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహరెడ్డి కోరారు. శుక్రవారం ఆయన స్థానిక అమరావతి గ్రౌండ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 11వ తేదీన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన కెఎంసి సెంటర్ ను రాష్ట్ర ప్రభుత్వం ఫైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడం కనిగిరి ప్రజలు గర్వించదగ్గవిషయమన్నారు. ప్రస్తుతం కనిగిరి బైబాస్ రోడ్డు పనులు చరవేగంగా జరుగుతున్నాయని మరో మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అంబాని జన్మదిన శుభ సందర్భంగా రిలయన్స్ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టడం జరుగుతుందన్నారు. కనిగిరిలో నవోదయ మరియు త్రిపుల్ ఐటి నిర్మాణం కోసం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డితో కలిసి నిర్మంచెందుకు కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిన సూర్యుడు అంబేద్కర్.... సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్....

రామగుండం్త(జనం రిపోర్టర్):రామగుండం: డిసెంబర్ 6: మనందరి చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిన సూర్యుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం రామగుండం రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలోని డాక్టర్ అంబేద్కర్ భవన నిర్మాణ స్థలంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ. వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్షల్ దుర్గం నగేష్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు, జోహార్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు, అవమానాలను, అంటరానితనాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివారన్నారు. తనలాంటి అవమానం తన జాతి బిడ్డలకు జరగకూడదని నా జీవితం మొత్తం పోరాటం చేశారని గుర్తు చేశారు. సమాజంలో అట్టడుగున ఉన్న అణగారిన వర్గాల కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి బాటలు వేశారని కొనియాడారు. సామాజిక అసమానతలను రూపుమాపడానికి, డాక్టర్ అంబేద్కర్ అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని అంటరానితనంపై, అగ్రకుల దురహంకారంపై గొంతెత్తిన స్వరమని, బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన సమాజ సేవకుడని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతిని మరింత పెంచిన దిట్ట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం అనేక మంది పేద ప్రజలను సుస్థిరత వైపుగా నడిపిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ మహానుభావుని ఆదర్శంగా తీసుకొని, ఆయన అడుగు జాడలలో నడవాలని కోరారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, దుర్గం లింగయ్య, మాధర వేణి మధు, జిమ్మీడి అశోక్, గోనే రమేష్, నాయుడు ప్రకాష్, ఇందిరమ్మ కాలనీ పెద్దలు కమురుద్దీన్, నాగేశ్వరరావు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 30 మంది స్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ టీషర్ట్స్ అందించిన-

అబ్దుల్ కలాం ట్రస్ట్ చైర్మన్ రవి నాయక్....

రామగుండం:(జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 06. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని టిటిఎస్ అంతర్గాం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో అబ్దుల్ కలాం సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో... స్కూల్

విద్యార్థులు 30 మందికి స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రవి నాయక్ మాట్లాడుతూ.. మనం ఏది మొదలు పెట్టాలన్న విద్యార్థి దశ నుండి ఏదైతే లక్ష్యాన్ని పెట్టుకుంటాము దాని ద్వారానే ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోగలమని, అలాగే క్రీడ నైపుణ్యం కలిగిన విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని చేరాలంటే మండల స్థాయి నుంచి, జిల్లా స్థాయి జిల్లా స్థాయి నుంచి, రాష్ట్ర స్థాయి వరకు వెళ్లే వరకు వారి పట్టుదలను వదలకుండా సాధించాలనికోరడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంతర్గాం తాసిల్దార్ తూమా రవీందర్ మాట్లాడుతూ.. మండలంలో అనేక సేవా

కార్యక్రమాలు చేస్తున్న అబ్దుల్ కలాం సేవ ట్రస్ట్ వారిని అభినందిస్తూ, రాబోయే కాలంలో మీరు చేసే సేవా కార్యక్రమంలో నేను కూడా భాగస్వామిని అవుతానని, నేను ఈ మండలంలో ఉన్నంతవరకు స్వచ్ఛంద సేవ కార్యక్రమంలో పాల్గొంటూ, నాకు తోచిన విధంగా స్వచ్ఛంద సేవ చేయడానికి ముందుకు వెళ్తానని, దానికి ప్రతి ఒక్కరు కూడా కలిసి రావాలని తాసిల్దార్ రవీందర్ తెలిపారు. అలాగే విద్యార్థులు ఏ గోల్ నైతే పెట్టుకున్నారొ ఆ గోల్ దరి చేరేంతవరకు వారి పట్టుదలను వదలకుండా ముందుకు సాగాలని, మీకు ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చిన తక్షణమే నాకు తెలియజేస్తే ఇబ్బంది ను తప్పకుండా నెరవేస్తానని, విద్యార్థులకు తాసిల్దార్ రవీందర్ తెలియడం జరిగింది. అనంతరం అబ్దుల్ కలాం ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చినటువంటి అంతర్గాం తాసిల్దార్ తుమ రవీందర్ ను శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం తాసిల్దార్ తుమ రవీందర్, డిప్యూటీ తాసిల్దార్ సతీష్ రావు, అబ్దుల్ కలాం ట్రస్ట్ చైర్మన్ రవి నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కొల ప్రణీత గౌడ్, ప్రశాంత్ కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ ముమ్మాటికీ జర్నలిస్టుల పక్షమే పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షమైతే ప్రమాదకరం

జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం విజయవంతంగా పాతబస్తీలో సభ్యత్వ నమోదు

కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్):జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టుల పక్షమే ఉండాలి తప్ప పాలకుల పక్షం ఉండకూడదని, అలా ఉంటే ప్రమాదకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. తమ సంఘం ముమ్మాటికి జర్నలిస్టుల పక్షమే అని, జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యలపై పోరాడుతుందని అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్తీ హరిబౌలిలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. హెచ్ యు జె అధ్యక్షులు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా మారిందని, ఒకవైపు యాజమాన్యాలు,మరోవైపు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు మూలిగే

నక్క మీద తాటిపండు పడినట్టు ఉందని అన్నారు. కోర్టు తీర్పుతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని, జీవో 239 సమీక్ష కోసం కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలతో పాటు అక్రెడిటేషన్లు,హెల్త్ కార్డులు తదితర సమస్యలపై త్వరలో పోరాటం చేస్తుందని మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు జరుగుతుందని,జర్నలిస్టులందరూ సభ్యులుగా చేరాలని ఆయన కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, కుల,మతాలకు అతీతంగా కలం కార్మికులంతా ఏకం కావాలని, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, అన్ని జిల్లాల్లో వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యులుగా చేరి సమస్యలపై జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు చలువాది విజయానందరావు, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాజశేఖర్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు సర్వేశ్వర్ రావు, సదాశివం రమేష్, బుర్రగల్ల కాలెబ్, పెండ్యాల లక్ష్మణ్, వెంకటస్వామి, బ్రహ్మయ్య, రఫీ, ముత్యాలు, సూర్యం, సాదత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన నవాబుపేట్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆనందం..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ (జనం రిపోర్టర్):నవాబు పేట మండల కేంద్రంలోనిడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నవాబుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆనందం ఆధ్వర్యంలో శుక్రవారంపూలమాలవేసి నివాళులు అర్పించిన అంబేద్కర్ మండల సంఘం

నాయకులు. ఈసందర్భంగా దళిత అవార్డు గ్రహీత బి.శివరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత కీలకం ఐనదని మనము కాపాడుకునే భాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల ఆధ్వర్యంలో నవాబుపేట అంబేద్కర్ యువజన సంఘం, అధ్యక్షుడు ఆనందం,మేనేపల్లి గ్రామానికి చెందిన కావలి అంజయ్య, సంగమేష్, మాదిరెడ్డిపల్లి గ్రామం చెందిన బేగరి శ్యామ్, సదానందం, శాంతి,సంఘం చిటిగిద్ద గ్రామానికి చెందిన గణపురం పద్మారావు, శాంతి కుమార్, నారే గూడ గ్రామానికి చెందిన బాయికాడి కుమార్, బేకరీ శివరాజ్, పోస్ట్ మాన్ శ్రీను, మండల పరిధిలోని జర్నలిస్టు ఆధ్వర్యంలో నవాబుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి స్థలం గురించి పాటుపడి అంబేద్కర్ విగ్రహానికి స్థలాన్ని కేటాయించిన అటువంటి మహా గొప్ప నేతలు, నక్క చంద్రశేఖర్, గణపురం దేవయ్య అక్క పురం దేవయ్య తలారి రామచంద్రయ్య, ఆధ్వర్యంలో విగ్రహానికి అనేక రకాలుగా కష్టపడి అంబేద్కర్ విగ్రహాన్ని నేర్పిన మహా గొప్ప నేతలు వీరే అంటూ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ కార్యక్రమంలో, నవాబుపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శి నవనీత నవాబు పెట్టు మండల అంబేద్కర్ యువజన అధ్యక్షుడు ఆనందం వారికి చేదురుగా వాదుర్గా ఉండే మహా గొప్ప నేత దళిత అవార్డు గ్రహీత బి శివరాజ్ ఆధ్వర్యంలో నవాబుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ ఆశయాలను నెరవేస్తున్నారని ఈ కార్యక్రమంలో, మేనేపల్లి గ్రామానికి చెందిన విజయ్ కుమార్,సిఆర్పిఎఫ్ నర్సింలు, కావలి అంజయ్య, నారే కూడా గ్రామానికి చెందినబేగరి శివరాజ్,బాయికాడి శివకుమార్, పోస్ట్ శ్రీనివాస్, ఏబీఎన్ రాజు,పులుమామిడి గ్రామానికి చెందిన,సీనియర్ జర్నలిస్ట్,నక్క చంద్రశేఖర్, నారెగూడెం లక్ష్మణ్, మాదిరెడ్డిపల్లి బేగరి శ్యామ్, వివిధ గ్రామాలకు చెందిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పైన చేసిన ఆరోపణలను క్షమాపణ చెప్పాలి

మదకశిర (జనం రిపోర్టర్):మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం తిప్పే స్వామి సార్ పై ఆరోపణ చేసిన ఎంపీటీసీ హనుమంతరాయప్ప ఛత్రం.బేశరత్తుగా క్షమాపణ చెప్పాలి.సర్పంచ్ రంగనాథ్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్ వైస్సార్ పార్టీ జిల్లా పంచాయతీ రాజ్ విభాగం ఆంజనేయులు,మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్నటువంటి డాక్టర్ ఎం తిప్పేస్వామి,మాజీమంత్రి రఘువీరారెడ్డి భూమిని కబ్జా చేశాడని ఆరోపణ చేయడం జరిగింది. ఒకవేళ గతంలో మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి,రఘువీరారెడ్డి భూమిని కబ్జా చేసి ఉంటే కూటమి ప్రభుత్వం దానిమీద విచారణ జరిపి చట్టపరమైనటువంటి చర్యలు తీసుకునేవారుకాకపోతే మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి రఘువీరా రెడ్డి భూమిని కబ్జా చేయలేదు.అలాంటి పక్షంలో ఆధారాలు లేకుండా మాట్లాడినటువంటి చత్రం ఎంపీటీసీ వెంటనే క్షమాపణ చెప్పాలి.తన స్వార్థ రాజకీయాల కోసం మాజీ ఎమ్మెల్యే మీద నిందారోపణలు చేయడం సమంజసం కాదు. ఇతను తెలుగుదేశం పార్టీ వారితో కుమ్మక్కై ఎంపీపీ కావాలని ఉద్దేశం తో తెలుగుదేశం పార్టీ వారి మెప్పు పొందాలని శుక్రవారం వారి స్వగ్రామమైన చత్రం పంచాయతీలో అందరి సమక్షంలో మాట్లాడడం సరి కాదు గత 40 సంవత్సరాలుగా నీ రాజకీయ జీవితంలో ఎప్పుడూ కూడా వార్డు మెంబర్ కూడా కాని నీవు మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి పుణ్యాన ఎంపీటీసీ అయి ఉన్నావు.గత 40 సంవత్సరాల్లో నీ రాజకీయ జీవితం లో ఎన్నడూ కూడా ఏ పదవిని నువ్వు పొందలేదు.కావున నీవు ఏదైనా ఉంటే ఆధారాలతో సహా నిరూపించి మాజీ ఎమ్మెల్యే మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఉంది.మీరు మాట్లాడినటువంటి ఆధారాలు లేని ఆరోపణలను చేయడం కాదు.వెంటనే బేశరత్తుగా క్షమాపణలు చెప్పాలి. ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి అందుబాటులో లేరు హైదరాబాదులో ఉన్నారు త్వరలో దీనిపై విచారణ చేయించి తీరుతామని తెలిపారు.

టెన్త్‌లో సెమిస్టర్ సిస్టం.. అధ్యయనం చేస్తున్న ప్రభుత్వం!

రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతిలో సెమిస్టర్ విధానాన్ని తీసుకువచ్చేందుకు యోచిస్తున్నది. ఏడాదికి రెండుసార్లు పరీక్షలు నిర్వహిస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నది.

హైదరాబాద్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతిలో సెమిస్టర్ విధానాన్ని తీసుకువచ్చేందుకు యోచిస్తున్నది. ఏడాదికి రెండుసార్లు పరీక్షలు నిర్వహిస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నది. ప్రస్తుతం పదో తరగతి పరీక్షలను మార్చి, ఏప్రిల్ నెలల్లో ఒకేసారి నిర్వహిస్తున్నారు. దీంతో ఒకేసారి సిలబస్ మొత్తం చదివి పరీక్షలు రాయాల్సి రావడంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు.ఈ నేపథ్యంలో పిల్లలపై ఒత్తిడిని తగ్గించేందుకు ఆరు నెలలకోసారి పరీక్షలు పెడితే ఎలా ఉంటుందన్న దానిపై అధ్యయనం చేస్తున్నది. సెమిస్టర్ విధానంపై ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నది. విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఈ నెల 2న ఖమ్మం జిల్లా కుసుమంచి, జీళ్ల చెరువు హైస్కూళ్లను సందర్శించిన సందర్భంలో ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

బంగారం కడ్డీలపై హాల్‌మార్కింగ్!

బంగారం కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన రత్నాలు-ఆభరణాల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై 2021 నుంచి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. న్యూఢిల్లీ, డిసెంబర్ 6 : బంగారం కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన రత్నాలు-ఆభరణాల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై 2021 నుంచి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వినియోగదారుల ప్రయోజనాలు కాపాడటానికి, ముఖ్యంగా కొనుగోలుదారులకు నాణ్యమైనవి అందించాలనే ఉద్దేశంతో ఈ హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ రంగం లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగేండ్ల క్రితం అమలులోకి వచ్చిన హాల్‌మార్కింగ్ విధానంతో 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్ వేసుకున్నట్లు తెలిపారు. 2023లో 44 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీయ బంగారు, ఆభరణాల మార్కెట్ 2030 నాటికి 134 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బంగారం ఎగుమతి కలిగిన భారత్..మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 3.5 శాతంగా ఉన్నదన్నారు. ఇప్పటి వరకు 1.95 లక్షల రిజిస్ట్రర్డ్ జ్యూవెల్లర్లు హాల్‌మార్కింగ్ ఆభరణాలను విక్రయిస్తున్నారు.

మారుతి కార్ల ధరలు మరింత పైకి కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది.

నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

మహీంద్రా, ఎంజీ కూడా..

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.

రోజూ కేవలం 5 పుట్టగొడుగులను తింటే చాలు..

ఎన్నో లాభాలను పొందవచ్చు..! ఒకప్పుడంటే పుట్టగొడుగులు కేవలం వర్షాకాలం సీజన్‌లోనే లభించేవి. కానీ ఇప్పుడు మనం వాటిని ఎప్పుడు కావాలంటే అప్పుడు కొని తెచ్చి వండుకోవచ్చు. ఈ క్రమంలోనే పుట్టగొడుగులు అందించే ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమనే చెప్పాలి.

రోజూ కేవలం 5 పుట్టగొడుగులను తింటే చాలు.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!

ఒకప్పుడంటే పుట్టగొడుగులు కేవలం వర్షాకాలం సీజన్‌లోనే లభించేవి. కానీ ఇప్పుడు మనం వాటిని ఎప్పుడు కావాలంటే అప్పుడు కొని తెచ్చి వండుకోవచ్చు. ఈ క్రమంలోనే పుట్టగొడుగులు అందించే ఆరోగ్య ప్రయోజనాలు కూడా అద్భుతమనే చెప్పాలి. వీటిల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఒక అధ్యయనం ప్రకారం పుట్టగొడుగులను తినడం వల్ల అనేక రకాల వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ మేరకు అమెరికాలోని పెన్ స్టేట్ సెంటర్ ఫర్ ప్లాంట్ అండ్ మష్రూమ్ ప్రొడక్ట్స్ సైంటిస్టులు అధ్యయనం చేసి చెప్పారు. కనీసం 5 పుట్టగొడుగులను తిన్నా చాలు, ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చని అంటున్నారు.

తీవ్రమైన వ్యాధులు రావు..

పుట్టగొడుగులను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. ముఖ్యంగా వీటిల్లో రెండు రకాల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అవి.. ఎర్గోథియోనియెన్, గ్లూటా థియోన్. అందువల్ల పుట్టగొడుగులను తింటే తీవ్రమైన వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని ఫుడ్ కెమిస్ట్రీ అనే జర్నల్‌లోనూ ఓ అధ్యయనాన్ని ప్రచురించారు. రోజుకు 5 పుట్టగొడుగులను ఏదో ఒక రకంగా తింటే చాలని, దీంతో అద్భుతమైన లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. పుట్ట గొడుగులను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే మంచిదట. ఉదయం కోడిగుడ్డు ఆమ్లెట్ లేదా ఉప్మాలో కలిపి వీటిని తింటే మంచిదని సైంటిస్టులు చెబుతున్నారు.

గుండె ఆరోగ్యానికి..

ఇక మధ్యాహ్నం లేదా రాత్రి డిన్నర్ సమయంలోనూ పుట్ట గొడుగులను తినవచ్చు. వీటిని కూరగా చేసి తీసుకోవచ్చు. పుట్టగొడుగులను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అవుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా రక్షించుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. పుట్టగొడుగులను తినడం వల్ల బి కాంప్లెక్స్ విటమిన్లు అనేకం లభిస్తాయి. అలాగే వీటిల్లో విటమిన్ డి కూడా ఉంటుంది. దీంతోపాటు పొటాషియం కూడా వీటిల్లో సమృద్ధిగా ఉంటుంది. ఇది గుండెను, మెదడును, ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక పుట్ట గొడుగులను తరచూ తింటుండాలి.

విటమిన్ డి, బి12..

పుట్టగొడుగుల్లో బీటా గ్లూకాన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. గుండె పనితీరును మెరుగు పరుస్తాయి. వీటిని తినడం వల్ల విటమిన్ డి, విటమిన్ బి12 సమృద్ధిగా లభిస్తాయి. విటమిన్ డి మనం తినే ఆహారంలో ఉండే క్యాల్షియాన్ని శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీంతో ఎముకలు బలంగా మారుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే విటమిన్ బి12 వల్ల నాడీ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. నరాల బలహీనత తగ్గుతుంది. ముఖ్యంగా మెడ, భుజాల నొప్పి ఉన్నవారు పుట్టగొడుగులను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పుట్టగొడుగులను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

సూచీల వరుస ర్యాలీకి బ్రేక్ దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ వృద్ధిరేటు అంచనాను తగ్గిస్తూ రిజర్వుబ్యాంక్ ప్రకటించడంతో మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో వరుసగా ఐదు రోజులపాటు లాభాల్లో కదలాడిన సూచీలు చివరకు నష్టాల్లోకి జారుకున్నాయి. ముంబై, దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ వృద్ధిరేటు అంచనాను తగ్గిస్తూ రిజర్వుబ్యాంక్ ప్రకటించడంతో మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో వరుసగా ఐదు రోజులపాటు లాభాల్లో కదలాడిన సూచీలు చివరకు నష్టాల్లోకి జారుకున్నాయి. 400 పాయింట్ల శ్రేణిలో కదలాడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 56.74 పాయింట్ల నష్టంతో 81,709.12 వద్ద ముగిసింది. గత ఐదు సెషన్లలో సూచీ 2,722.12 పాయింట్లు లేదా 3.44 శాతం లాభపడిన విషయం తెలిసిందే. మరో సూచీ నిఫ్టీ 30.60 పాయింట్లు కోల్పోయి 24,677.80 వద్ద స్థిరపడింది. సెంట్రల్ బ్యాంక్ తన పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ నగదు నిల్వల నిష్పత్తిని తగ్గించడంతో మార్కెట్లోకి మరిన్ని నిధులు చొప్పించనున్నది. తీవ్ర ఊగిసలాటలో కొనసాగిన షేర్లు చివరి వరకు ఇదే ట్రెండ్‌ను కొనసాగించాయి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com